ప్రజాశక్తి

ఆదివారం 25 మే 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సొసైటీ బ్యాంక్‌లో సొమ్ము గోల్‌మాల్

● పురుషోత్తపట్నం బ్యాంక్ కార్యదర్శి సస్పెన్షన్

ప్రజాశక్తి - గన్నవరం : కంచే చేను మేసిన చందంగా కో-ఆపరేటివ్ బ్యాంకులో సొమ్మును సొంతానికి వాడేసుకున్నాడు సెక్రటరీ. ఈ వ్యవహారం మండలంలోని పురుషోత్తపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకులో జరిగింది. ఈ అవినీతి వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో కేడీసీసీ సీఈవో ఆదేశాల మేరకు సెక్రటరీ జోజిబాబును సస్పెండ్ చేస్తూ సొసైటీ పర్సన్ ఇన్చార్జి జాస్తి నాగభూషణం ఆదేశాలు జారీ చేశారు. సొసైటీలో డిపాజిట్ల సొమ్ము బ్యాంకుకు కట్టకుండా సొసైటీ కార్యదర్శి లక్షలాది రూపాయలు వాడేసుకున్నాడు. అదేవిధంగా ఎరువుల వ్యాపారంలో కూడా లక్షల్లో గోల్మాల్ చేశాడు. 13 మంది రైతులు కట్టిన రూ.70 వేలు బ్యాంకులో జమ చేయలేదు. ఈ బ్యాంకులో కోటిన్నర వరకు ఓవర్ డ్యూ ఉంది. అందులో రూ.40 లక్షల వరకు బినామీ లోన్లు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. గత కొన్నేళ్లుగా ఈ అవినీతి వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది. సుదీర్ఘకాలంపాటు ఈ సొసైటీ అధ్యక్షులుగా పనిచేసిన గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తి పాత్ర ఇందులో ఉన్నట్లుగా ఉన్నత ఆధికారులు భావిస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కార్యదర్శులు ఆయన మాట విని సొసైటీలో డబ్బును ఇస్తానుసారంగా దారి మళ్ళించారని అంటున్నారు. ఓవర్ డ్యూకు అదే కారణమని చెప్తున్నారు. ఆ సొమ్ము బ్యాంకుకు తిరిగి కట్టడం లేదు. ఇందులో గతంలో పనిచేసిన కేడీసీసీ మెయిన్ బ్రాంచ్ సూపర్వైజర్ల పాత్ర కూడా ఉందని అనుమానిస్తున్నారు. అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో పర్సన్ ఇన్చార్జిగా నాగభూషణంను నియమించారు. ఆయన రంగంలోకి దిగడంతో అవినీతి డొంక కదిలింది. కొన్ని రోజులపాటు లోతుగా విచారణ చేసి ఈ కుంభకోణాన్ని బయటపెట్టారు. కొంతవరకు సెక్రెటరీ నుంచి తిరిగి కట్టించారు. అయితే కార్యదర్శి సక్రమంగా విధులకు రావడం లేదు. సొమ్ము గోల్మాల్ వ్యవహారంలో సెక్రటరీ కీలక పాత్ర పోషించడంతో సీఈఓకు ఫిర్యాదు వెళ్ళింది. ఆయన ఆదేశాల మేరకు జోజబాబును సస్పెండ్ చేశారు. ఎంతో చరిత్ర ఉన్న ఈ సొసైటీ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. దీనిని బతికించడానికి ఉన్నతాధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. తాము చేసిన డిపాజిట్లు సొమ్ము ఉందా, వాడేసుకున్నారా, ఎరువుల వ్యాపారంలో డబ్బులు ఎవరి జేబులోకి వెళ్లాయి, సొసైటీ ఉంటుందా లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ డబ్బుకు గ్యారెంటీ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉలిక్కిపడ్డ జనం

● బాంబులు పెట్టినట్లు బెదిరింపు
● రైల్వేస్టేషన్, బీసెంట్ రోడ్లో పోలీసుల విస్తృత తనిఖీలు
● ఫేక్ కాల్స్‌గా గుర్తింపు ● ఊపరి పీల్చుకున్న ప్రజలు

బీసెంట్ రోడ్లో తనిఖీలు నిర్వహిస్తున్న డాగ్, బాంబ్ స్క్వాడ్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ రైల్వేస్టేషన్, బీసెంట్ రోడ్డులోని ఎల్‌ఐసి కార్యాలయాలకు శనివారం బాంబు బెదిరింపులు రావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఉదయం 6.30 నుంచి 7 గంటల లోపు విజయవాడ పోలీసు కంట్రోల్ రూమ్‌కు 112 నెంబర్‌కు గుర్తు తెలియని వ్యక్తి నుంచి వచ్చిన కాల్‌తో విజయవాడ నగరంలో కలకలం రేగింది. ముందుగా నగరంలోని బీసెంట్ రోడ్‌లోని ఎల్‌ఐసి కార్యాలయంలో బాంబ్ పెట్టినట్లు ఫోన్ రావడంతో వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. సమాచారం తెలిసిన వెంటనే 10-15 నిమిషాల వ్యవధిలోనే గవర్నర్‌పేట, సత్యనారాయణపురం, ఇతర పోలీస్టేషన్ల పరిధిలోని సుమారు 20 మందికి పైగా పోలీసులు, బాంబు డిస్పోజల్ టీమ్ (బిడిటి), డాగ్ స్కాడ్ టీమ్స్ మొత్తం ఐదు టీమ్‌లు రంగంలోకి దిగి, బీసెంట్ రోడ్డుకు చేరుకున్నాయి. సౌత్ ఎసిపి పవన్, అలాగే ఇఎస్‌డబ్ల్యు డిసిపి ప్రసాద్ నేతృత్వంలో గవర్నర్‌పేట సిఐ అడపా నాగమురళి, వారి సిబ్బంది, ఇతర పోలీసులు బీసెంట్ రోడ్డు ఆ చివరి నుంచి ఈ చివరి వరకు జల్లెడ పట్టారు. అణువణువునా పరిశీలించారు. బాంబు డిస్పోజల్ టీమ్, బాంబు సూట్ ధరించిన సిబ్బంది ప్రతి షాప్ టు షా తనిఖీలు చేశారు. బీసెంట్ రోడ్డు రెండు నాలుగు వైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి బయట నుంచి రోడ్డులోకి వ్యాపారులను, హాకర్స్‌ను, ప్రజలను ఏ ఒక్కరినీ రోడ్డులోకి రానీయకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ, వారి వారి పనులను విస్తృత స్థాయిలో తనిఖీలు చేశారు. ఏమి జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు కూడా శోధించారు. ఎక్కడా ఎటువంటి బాంబు ఆనవాలు వెలుగు చూడకపోవడంతో పోలీసులు, ఆ ప్రాంత ప్రజలు, వ్యాపారులు, హాకర్స్ చివరకు ఊపిరిపీల్చుకున్నారు. మహారాష్ట్రకు చెందిన ఎవరో గుర్తు తెలియని వ్యక్తి బీసెంట్ రోడ్డులో బాంబు పెట్టినట్లు కాల్ వచ్చిందని, ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, ఎవరనేది త్వరలోనే తేలుతుందని పోలీసు అధికారులు వ్యక్తం చేస్తున్నారు. బాంబు కాల్ రావడంతో పోలీసులు ఒక్క సారిగా ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికప్పుడు ఆయా స్టేషన్ల అధికారులు వారి వారి సిబ్బందిని తరలించి అప్రమత్తం చేశారు. బాంబు కలకలంతో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు కూడా వ్యాపారాలు స్తంభించాయి. అలాగే విజయవాడ రైల్వే స్టేషన్‌లో కూడా బాంబు పెట్టినట్లు వచ్చిన కాల్‌తో రైల్వే ఉన్నతాధికారులు, పోలీసుల టీమ్, డాగ్ స్కాడ్ అందరూ అప్రమత్తమయ్యారు. స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్స్ మొత్తం క్షుణ్ణంగా బాంబు డిస్పోజల్ టీమ్ తనిఖీలు చేసింది. ప్రతి ఏరియాలో అణువణువునా పరిశీలించింది. ప్రయాణికులను అప్రమత్తం చేశారు. మొత్తం తనిఖీలు చేసిన తరువాత ఫేక్ కాల్ అని తేలడం, ఎక్కడా కూడా బాంబు ఆనవాలు బయటపడకపోవడంతో రైల్వే ఉన్నతాధికారులు, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. విజయవాడ నుంచి విశాఖకు రైలులో వెళ్లే క్రమంలో గుర్తుతెలియని, ఆకతాయలు రైల్వే స్టేషన్‌లో బాంబు పెట్టినట్లు ఫేక్ కాల్ చేశారని రైల్వే పోలీసు అధికారులు తెలిపారు. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్‌లో కూడా సంబంధిత ఉన్నతాదికారులు అధికారులను, ఉద్యోగులను, పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు.

ప్రసాదరావు, హేమవాణి, ముత్యావల్లి

విద్యుత్ షాక్‌తో ముగ్గురు దుర్మరణం

దంపతులతోపాటు బంధువు కూడా

వార్త మెయిన్‌లో

అధికారుల భర్తీ ఎప్పుడో?

● ప్రధాన పోస్టులన్నీ ఖాళీగానే... ● విఎంసి పాలన అస్తవ్యస్తం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థలోని పలు విభాగాల ఉన్నతాధికారుల పోస్టులు నెలల తరబడి భర్తీ కాకపోవడంతో పాలన గాడితప్పింది. పాలన అస్తవ్యస్తంగా తయారయింది. టిడిపి కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు, విఎంసిని పూర్తిగా విస్మరించారు. ఖాళీ పోస్టులను భర్తీచేయాలనే ధ్యాస మచ్చుకైనా కనిపించడంలేదు. ఓవైపు విఎంసికి నిధులు మంజూరు కాక, మరోవైపు అధికారుల పోస్టులు భర్తీగాక పాలన అస్తవ్యస్తంగా తయారయింది. ప్రజాప్రతినిధుల మాటలు కోటలు దాటుతుంటే...ఆచరణ గడప దాటడం లేదనే పరిస్థితిగా తయారయింది. నగరపాలక సంస్థలో అత్యంత కీలకమైన విభాగాలకు సంబంధించిన అధికారులు లేకపోవడంతో మిగిలిన అధికారులను ఇన్చార్జులుగా నియమిస్తున్నారు. దీంతో వారిపై అదనపు భారం, వత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తమ తమ విభాగాలపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరణ చేయలేక, ఇన్చార్జి బాధ్యతలకు సరైన న్యాయం చేయలేక, రెండు విధాలుగా ఇబ్బందులు, నష్టం ఎదుర్కోవాల్సి వస్తోందని సంబంధిత అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమైన విభాగాల పోస్టుల భర్తీ చేయాలనే అంశాన్ని విఎంసి కమిషనర్ స్థాయిలో పలుసార్లు ప్రభుత్వం, మునిసిపల్‌శాఖకు తెలిపినా పట్టించుకుంటున్న పరిస్థితి లేదని తెలుస్తోంది. నగరానికి చెందిన యంపి, ఎమ్మెల్యేలు, స్థానిక విఎంసి పాలకవర్గం బాధ్యులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అత్యంత ముఖ్యమైన పాలనాపరమైన, విఎంసి ఆస్తుల పర్యవేక్షించాల్సిన, ప్రజారోగ్య విభాగం, వివిధ అభివృద్ధి పనులు చేయించాల్సిన ఇంజినీరింగ్ తదితర విభాగాలకు సంబంధించిన ముఖ్యమైన అధికారులను భర్తీ చేయడం లేదు. ముఖ్యంగా నగరపాలక సంస్థ కమిషనర్ తరువాత స్థాయి అధికారి అయిన అదనపు కమిషనర్ (జనరల్)-ఎసి (జి) పోస్టు అత్యంత కీలకమైనది. ఈ పోస్టును కూడా ఏడెనిమిది మాసాల నుంచి భర్తీ చేయలేదు. ఇక్కడ ఎసి(జి)గా బాధ్యతలు నిర్వర్తించిన మహేష్ ఆర్డీఒగా రాయలసీమ ప్రాంతానికి వెళ్లారు. ఆయన వెళ్లిన తరువాత ఇప్పటికీ ఈ పోస్టు భర్తీ కాలేదు. దీంతో అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) (ఎసిపి)గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్... ఇన్చార్జి ఎసిజిగా కూడా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. అత్యంత కీలకమైన, ముఖ్యమైన రెండు

(మిగతా 2లో)

వంశీకి తీవ్ర అస్వస్థత

● ఆస్పత్రికి తరలింపు
● విచారణ 29కి వాయిదా

ప్రజాశక్తి - గన్నవరం, కంకిపాడు : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మరోసారి తీవ్ర అస్వస్థత గురయ్యారు. నిలబడలేక, కూర్చోలేక అవస్థలు పడుతుండడంతోపాటు వాంతులు కావడంతో శుక్రవారం అర్ధరాత్రి ఆస్పత్రికి తరలించారు. పోలీసు కస్టడీలో భాగంగా కంకిపాడు పోలీసుస్టేషన్‌లో ఉన్న ఆయన అర్ధరాత్రి అస్వస్థతకు గురయ్యారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటంతో పోలీసులు ఆయనను వెంటనే కంకిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ కేసులో రిమాండ్‌లో ఉన్న వంశీని రెండు

(మిగతా 2లో)

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశాలు

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరం (ఎన్‌టిఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విలేకరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్‌లు)
- విజయవాడ రూరల్
- పెనుగంచిప్రోలు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- బాపులపాడు
- పెదపారుపూడి
- గూడూరు
- కృత్తివెన్ను
- మోపిదేవి
- పెడన

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

కృత్రిక అవయవాలతో వికలాంగుల్లో ఆత్మస్థైర్యం : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి, వికలాంగులకు కృత్రిమ అవయవాలు అమర్చడం ద్వారా వారిలో మానసిక స్థైర్యం ఏర్పడుతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం విజయవాడలోని బసవపున్నయ్య భవన్‌లో ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డా. బండ్లమూడి బసవేశ్వరరావు సమక్షంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో 300 మందికి ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 150 మందికి కత్రిమ చేతులు, కాళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బసవేశ్వరరావు, సుధీక్షణ్ ఫౌండేషన్ ప్రతినిధి చిగురుపాటి విమల పాల్గొన్నారు.

జర్నలిస్టులతో కలిసి యోగా చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఆలోచనా శక్తికి యోగా దోహదం : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : వినూత్న కథనాలు, సంచలన వార్తలతో ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు, నిత్యనూతన ఆలోచనా శక్తిని అందించేందుకు పాత్రికేయులు యోగాను జీవనమార్గంగా ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శనివారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద కలెక్టర్ లక్ష్మీశ థీమ్ ఆధారిత యోగాభ్యసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాసోత్సవాల నాలుగోరోజు, థీమ్ యోగా మొదటి రోజున కలెక్టర్ లక్ష్మీశ జర్నలిస్టులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. యువతీ, యువకులు, ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్న ప్రతి ఒక్కరూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు బిఆర్టిఎస్ రోడ్ లో నిర్వహించే యోగా కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

చెరువులో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : చెరువులో పడి బాలుడు మరణించిన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా రెడ్డిగూడెం మండల నాగులూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... నాగులూరు గ్రామానికి చెందిన కృష్ణ - నాగలక్ష్మి కుమారుడు ఈశ్వర్ (10) శుక్రవారం కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెడ్డిగూడెం పోలీసులు గాలిస్తుండగా శనివారం నాగులూరు చెరువులో శవమై తేలాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు 'దు:ఖం పండుతున్న నేల' ఆవిష్కరణ

విజయవాడ : మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడ గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్లో కంఠ బంగార్రాజు రచించిన 'దుఃఖం పండుతున్న నేల' కవితా సంపుటిని ప్రజా వాగ్గేయకారుడు, ఎంఎల్‌సి గోరటి వెంకన్న ఆవిష్కరిస్తారని మల్లెతీగ బాధ్యులు కె.కలిమిశ్రీ, చొప్పా రాఘవేంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళారత్న బిక్కి కష్ణ అధ్యక్షతన జరిగే సభలో ప్రత్యేక అతిథిగా సుప్రసిద్ధ సినీ గీత రచయిత రసరాజు, ఆత్మీయ అతిథులుగా కవయిత్రి, విమర్శకులు ఘంటశాల నిర్మల, ప్రముఖ కవి, కథకులు బి.ప్రసాదమూర్తి, ప్రముఖ కవులు జెల్ది విద్యాధరరావు, లోసారి సుధాకర్ పాల్గొంటారని తెలిపారు. ప్రముఖ కవి, విమర్శకులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు కావ్య విశ్లేషణ చేస్తారని, డాక్టర్ ఘంటా విజయ్ కుమార్, డాక్టర్ ఎం.ప్రభాకర్, సరికొండ నరసింహరాజు, మందరపు హైమవతి, కోసూరి రవికుమార్, వొరప్రసాద్, అనిల్ డ్యాని, శిఖా ఆకాష్ తదితరులు ఆత్మీయ వచనాలు, బంగార్రాజు కంఠ కవి స్పందన తెలియజేస్తారని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

వంశీకి తీవ్ర అస్వస్థత

రోజుల పోలీసు కస్టడీకి అనుమతిస్తూ నూజివీడు రెండో అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో శుక్రవారం ఆయనను కస్టడీలోకి తీసుకుని కంకిపాడు పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. మొదటి రోజు విచారణ అనంతరం స్టేషన్లోనే ఉంచారు. అయితే రాత్రి సమయంలో ఆకస్మికంగా విపరీతమైన దగ్గు వచ్చి, తీవ్రమైన ఇబ్బందికి గురికావడంతో కంకిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చికిత్స తర్వాత రెండో రోజు శనివారం ఉదయం స్టేషన్లో ఆయనను కొంత సమయం ప్రశ్నించినట్లు తెలిసింది. 15 ప్రశ్నలకు సమాధానాలు అడిగినట్లుగా తెలిసింది. అయితే వంశీ తనకు ఏమీ గుర్తు లేదని చెప్పినట్లు సమాచారం. అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లి మెరుగైన వైద్య పరీక్షలు చేయించారు. వైద్యులు నెబిలైజర్ పెట్టి దగ్గు కొంత అదుపులోకి వచ్చిన తర్వాత వంశీని బయటకు పంపారు. అనంతరం ఆయనను పోలీసులు నూజివీడు కోర్టులో హాజరపరిచారు. న్యాయమూర్తి ఈనెల 29కి విచారణను వాయిదా వేస్తూ ఆదేశాలు ఇచ్చారు. వంశీకి మెరుగైన వైద్యం చేయించడం కోసం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని ఆయన తరుపు న్యాయవాది జడ్జిని కోరారు. ఎయిమ్స్‌కి తీసుకువెళతామని చెప్పారు. జైలు శాఖ అధికారులు చెప్పిన విధంగా ఉన్నత వైద్యానికి తీసుకువెళ్లాలని కోర్టు ఆదేశించింది. అనంతరం ఆయనను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

వంశీకి ఏదైనా జరిగితే కూటమి పతనం మొదలైనట్లే : పేర్ని నాని

ఏదైనా అనుకోని పరిస్థితుల్లో వంశీ ఏదైనా జరిగితే కూటమి ప్రభుత్వం పతనం మొదలైనట్లేనని మాజీ మంత్రి, వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని నాని హెచ్చరించారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో ఆయన వంశీని పరామర్శించారు. అనంతరం పేర్ని విలేకరులతో మాట్లాడుతూ. ప్రభుత్వాన్ని నడిపించే వారు తప్పుడు కేసులు పెట్టి మనిషిని చనిపోయేంతగా ఇబ్బంది పెట్టడం, అది చూసి పైశాచిక ఆనందం పొందడం దారుణమన్నారు. ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, వైసిపి పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి, వైసిపి కంకిపాడు మండల అధ్యక్షురాలు మాదు శ్రీహరిరాణి, జడ్‌పిటిసి బాకీ బాబు, పలువురు వైసిపి నేతలు ఆస్పత్రి వద్దకు వచ్చి వంశీని పరామర్శించారు. అనంతరం, పేర్ని నాని వైద్యులతో మాట్లాడి వంశీ ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. వంశీ సతీమణి పంకజశ్రీకి ధైర్యం చెప్పారు. ఆస్పత్రి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నా భర్త తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు : పంకజశ్రీ

'నా భర్త తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఉబ్బసం పెరిగిపోయింది. దగ్గు విపరీతంగా వస్తోంది. నెబిలైజర్ పెట్టుకుంటేనే నిద్రపోయే పరిస్థితి. జైలు గదిలో కూడా అదే చేస్తున్నారు. బరువు 105 కిలోల నుంచి 85 కిలోలకు తగ్గిపోయారు' అని వంశీ సతీమణి పంకజశ్రీ శనివారం మీడియాకు వెల్లడించారు. ఎయిమ్స్‌కు తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు.

అధికారుల భర్తీ ఎప్పుడో?

విభాగాల బాధ్యతలను ఒకే అధికారి పర్యవేక్షించాలన్నా, నిర్వర్తించాలన్నా కత్తిమీద సాములాగా ఉంటుంది. ప్రస్తుత ఎసిపి కన్నా ముందు ఇక్కడ పనిచేసిన సత్యవతి విఎంసి ఎసిజిగా వస్తున్నారని, ఆమె రాకపోతే మరొకరెవరో వస్తున్నారనే ప్రచారం నెలల తరబడి జరుగుతున్నా ఆచరణలో ఆ పోస్టు భర్తీ కావడం లేదు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నిరంతరం పర్యవేక్షించాల్సిన ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి (సిఎంఒహెచ్) కూడా లేరు. ప్రస్తుతం సర్కిల్-3 ఎఎంఒహెచ్‌గా ఉన్న డాక్టర్ గోపాల్ నాయక్ ఇన్చార్జి సిఎంఒహెచ్‌గా అతి కష్టంపై బాధ్యతలు పర్యవేక్షించాల్సి వస్తోంది. అటు సర్కిల్-3 బాధ్యతలతో పాటు నగరం వ్యాప్తంగా 64 డివిజన్లలో పారిశుధ్యం మెరుగుదలకు తీసుకోవాల్సి చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత విభాగంలోని ఆయా స్థాయిల్లోని అధికారులు, ఉద్యోగులు, ఫీల్డ్ స్టాఫ్, వేల మంది మునిసిపల్ కార్మికులను ఒక తాటిపై నడిపించడానికి అనుభవం కల్గిన అధికారి లేకపోవడంతో ప్రజారోగ్య విభాగం అస్తవ్యస్తంగా తయారయింది. సంబంధిత అధికారులతో కలిసి కమిషనర్ స్థాయిలో వీధుల్లో నిత్యం పర్యటిస్తూ సంబంధిత అధికారులకు సూచనలు ఇస్తున్నా ప్రధానంగా దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి వివిఐపిలు, విఐపిలు, రాష్ట్ర స్థాయి అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు అమరావతి రాజధానికి విజయవాడ నగరం మీదుగా రాకపోకలు నిత్యం చేస్తున్న ప్రస్తుత తరుణంలో నగర పరిశుభ్రత అత్యంత కీలకం. ఇటువంటి ప్రజారోగ్య విభాగం ముఖ్య అధికారి ఏడాది కాలం నుంచి ఇచ్ఛార్జి అధికారితోనే నడపక తప్పడం లేదు. గత సిఎంఒహెచ్ డాక్టర్ రత్నావళిని ప్రభుత్వానికి సరెండర్ చేసిన తరువాత మధ్యలో ఒకరిద్దరు ఇన్‌చార్జిబాధ్యతలు నిర్వర్తించినా ప్రజారోగ్య విభాగంలో ఎవరి గోల వారిదే అన్నట్లుగా పరిస్థితి తయారయింది. విఎంసికి చెందిన వేల కోట్ల విలువైన ఆస్తులను పర్యవేక్షిస్తూ, గుడ్ విల్, అద్దెలు తదితర వివిధ రూపాల్లో నెల వారీగా రావాల్సిన లక్షల రూపాయల రాబడిని సక్రమంగా విఎంసి ఖజానాకు జమ అయ్యేటట్లు చూడాల్సిన ఎస్టేట్ విభాగం (ఇ.ఒ) ముఖ్య అధికారి కూడా ఐదారు మాసాల నుంచి లేరు. ఎస్టేట్ విభాగంలో ఇఒగా పని చేసిన శ్రీనివాసరావు నిర్దేశించిన గడువు ముగియడంతో తమ మాతృసంస్థ ఫైర్ శాఖకు వెళ్లిపోయారు. ఆయన చిత్తూరు జిల్లా అధికారిగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు. జాయింట్ డైరెక్టర్ (జెడి)-అమృత్‌ను పర్యవేక్షిస్తున్న లత, ఎస్టేట్ విభాగం ఇన్ఛార్జి అధికారిగా పర్యవేక్షిస్తున్నారు. అలాగే ఇంజినీరింగ్ విభాగంలోని సర్కిల్-1, ప్రాజెక్టు డివిజన్-3, వెహికల్ డిపో పరిధిలో విధులు పర్యవేక్షించాల్సిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల (ఇఇలు) స్థాయి అధికారులు ఏళ్ల తరబడి కొరతగానే ఉంది. అలాగే డిఇ, ఎఇ స్థాయి అధికారులు కూడా కొరతగానే ఉన్నారు. చీఫ్ ఇంజినీర్ (సిఇ), ఎస్‌ఇ స్థాయి అధికారులున్నా....నగర భౌగోళిక స్వరూపం, సర్కిల్స్ వారీగా నగర ప్రధాన అవసరాలు, వాటి పరిష్కారం, నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, వాటి అమలు తదితర అంశాల్లో అటు పాలకవర్గాన్ని, ఇటుప్రజాప్రతినిధులను ఒకేతాటిమీదకు తీసుకొచ్చి నగరాభివృద్ధికి చేయాల్సిన కృషి అంతంతమాత్రంగానే ఉంది. మూడుసర్కిల్స్ పరిధిలో రెవెన్యూ విభాగంలోని అసిస్టెంట్ కమిషనర్లు -రెవెన్యూ ఎసి.(ఆర్)లు ముగ్గురూ కూడా ఇన్ఛార్జులతోనే సుదీర్ఘకాలం నుండి నెట్టుకురావాల్సి వస్తోంది. ఆయా విభాగాల్లో క్షేత్రస్థాయిలో పని చేయాల్సిన క్షేత్రస్థాయి సిబ్బంది కూడా కొరతగానే ఉందని విఎంసి రికార్డులు విధితం చేస్తున్నాయి.

LOST DOCUMENTS

The documents containing sensitive information regarding my client Bodavula Sri Venkateswara Rao has been lost documents Dt. 20/05/2025 11:30 AM.at Vuyyuru Near court campas. DETAILS Name: Bodavula Sri Venkateswara Rao, S/o: Late Sri Rama Chandra Murthy R/o Vemavarappadu Village, Kaikaluru Mandal, Eluru District DOCUMENTS DETAILS"- 10 empty signed promissory notes-10 empty signed cheques (numbers 778549 to 778558) from State Bank of India, Korukollu Branch WARNING If found, please do not misuse. Return to: below address REWARD"A reward will be offered for information leading to the recovery of the lost documents.CONTACT

P. RAM BABU, Advocate,
Vuyyuru, Krishna District.
PH:9393524999

CHANGE OF NAME

I, SANJU PRABHAKAR KANTAMNENI S/o. PRABHAKAR (old name) Resident of D.No.13-17-13/2, Kutumbarao Street, Near Anjaneya Swami Temple, Machavaram, Vijayawada, NTR District, Andhra Pradesh-520004. My Name has been changed to **SANJU KANTAMNENI S/o. PRABHAKAR (New name)**. Hereafter my name is known as **SANJU KANTAMNENI S/o. PRABHAKAR.**

CHANGE OF NAME

I, MOHAMMAD ILIYAS S/o. MOHAMMAD IBRAHIM (old name) Resident of D.No.76-2-28/A, Darga Street, Bhavanipuram, Vijayawada, NTR District, Andhra Pradesh. My Name has been changed to **MOHAMMAD ILYAS S/o. MOHAMMAD IBRAHIM (New name)**. Hereafter my name is known as **MOHAMMAD ILYAS S/o. MOHAMMAD IBRAHIM.**

IN THE COURT OF THE CHAIRMAN MACT CUM PRINCIPAL DIST JUDGE AT SURYAPET
OP NO: 95 OF 2024

Between:
వెన్న మాధవి మరియు ఇతరులు
.....పిటీషనర్లు
మరియు
బొడిగె స్వామి మరియు ఇతరులు
.....రెస్పాండెంట్స్

టు'R2'
పులిచెర్ల రంగారావు S/o: మోహనరావు H.No: 5-68A, B.C కాలని, గోపవరం గ్రామం, ముసునూరు మండలం, కృష్ణా జిల్లా.

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయ కోర్టులో సెక్షను166 యం.వి. యాక్టు 1988 మరియు రూల్స్ 455 ఆంధ్రప్రదేశ్ యం.వి. యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులో మీలోని 2వ వారికి కోర్టుద్వారా, పోస్టుద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగివచ్చినది. పై కేసు మీ హాజరు నిమిత్తం **ది. 26-06-2025 న కలదు. కావున మీరు ఆ రోజున పై కోర్టు యందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉ॥10:30 గం॥లకు హాజరు కాగలరు.** లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పుచెప్పబడును.

//కోర్టు వారి అనుమతితో//

గోంద్రాల అశోక్
అడ్వకేట్, సూర్యాపేట
సెల్: 9490569341

డాక్యుమెంట్లు పోయినవి

మోపిదేవి మండలంలోని కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన బచ్చు హైమావతి (W/o వెంకటేశ్వరరావు) కి చెందిన పొలం తాలూకా డాక్యుమెంట్లు పోయినవి. కోసూరువారిపాలెం గ్రామ వాస్తవ్యులు బచ్చు హైమావతికి ఉత్తరచిరువోలులంక రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 84/9 లో 49 సెంట్ల భూమి కలదు. సంబంధిత భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు కోసూరువారిపాలెం గ్రామం నుంచి మోపిదేవి వెళ్లే మార్గ మధ్యంలో బైక్ లో నుంచి జారి పడిపోయినవి. సంబంధిత భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు దొరికిన వారు దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో అప్పగించగలరు. సెల్ నెంబర్ - 9866824306 కు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
బచ్చు హైమావతి, భర్త వెంకటేశ్వరరావు,
కోసూరు వారి పాలెం,
మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా.

YSR TADIGADAPA MUNICIPALITY

INVITATION FOR EXPRESSION OF INTEREST FOR A 3rd PARTY QUALITY CONTROL AGENCY FOR WORKS EXCUTED BY YSR TADIGADAPA MUNICIPALITY
Roc No.1400-308/2024-E1

YSR Tadigadapa Municipality would like to appoint the 3rd Party Quality Control Agency to conduct Quality tests for all the works executed by the Municipality in the entire town.

In this connection YSR Tadigadapa Municipality invites **EXPRESSION OF INTEREST** from reputed Consultants firms who are having experience and equipment for giving Quality Test Reports for all nature of works, for a Period of Three years.

Interested agencies who are having financial capability and technical competency to perform this assignment can obtain the details and the request for proposal (RFP) documents from the YSR Tadigadapa Municipality by paying Rs. 2,000/- (two thousands only) Non-refundable in the form of YSR Tadigadapa municipality Challan and Rs. 5,000/- EMD in the form of DD drawn in favor of the Commissioner, YSR Tadigadapa Municipality, YSR Tadigadapa and proof of Registration Firm and application.

- Issue of Tender Schedules - 25.05.2025 to 09.06.2025
- Receipt of Bids - 09.06.2025 up to 3:30 pm
- Opening of Bids - 09.06.2025 at 4:00 pm

The Commissioner, YSR Tadigadapa Municipality reserves the right to Reject Or cancel or all the bids without assigning any reason thereof.

Sd/- P.Bhavani Prasad,
Commissioner,
YSR Tadigadapa Municipality

కార్మికుడి కుటుంబానికి అండగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం భోగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిర్ల నరేష్ అనే భవన నిర్మాణ కార్మికుడు శుక్రవారం మచిలీపట్నం లో పాత బిల్డింగ్ పని చేస్తుండగా స్లాబ్ కూలి మరణించాడు. శనివారం మచిలీపట్నం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో యాజమాన్యంతో మాట్లాడి అతని కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందేటట్లుగా మాట్లాడడం జరిగిందని నాయకులు తెలిపారు. కార్మికుని కుటుంబానికి తక్షణం లక్ష రూపాయలు ఇచ్చి రెండు నెలల్లో మూడు లక్షల రూపాయలు ఇచ్చేటట్లుగా ఒప్పందం చేసుకుని కాగితాలు రాసుకున్నారు. కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి కే వి గోపాల్ రావు జిల్లా కమిటీ సభ్యులు బెజవాడ అక్కబాబు, మండల అధ్యక్ష కార్యదర్శులు బండారు శ్రీనివాసరావు,మీర్ అక్బర్ ఆలీ కోశాధికారి జమళ్ళ బాబురావు (పౌలు) కమిటీ సభ్యులు జి. ఏడుకొండలు మండల సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం, సిహెచ్ జయరావు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆశ వర్కర్ల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని మర్రివాడ గ్రామంలో ప్రమాదంలో గాయపడిన గుండె మల్లేశ్వరుని ఆయన పరామర్శించారు. అనంతరం గోపువానిపాలెంలో విజయలక్ష్మి కుటుంబ సభ్యులను, మంటాడ దుర్గ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, కొడాలి రాంబాబు, పద్మ, కనుమూరు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు గురువింద పల్లి వంశీ, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ వర్తింపజేయాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 31.12. 2003 కు పూర్వం నోటిఫై చేయబడి, ఫలితాలు ప్రకటింపబడిన ఉద్యోగాలకు పాత పెన్షన్ వర్తిస్తుందని ఆ మెమో ను మన రాష్ట్రంలో వెంటనే అమలుచేసి 2003 డిఎస్సి ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు మరియు పోలీసు తదితర శాఖల ద్వారా ఎంపికైన 10 వేల మంది ఉద్యోగ , ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేసి తగిన న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ది బాబు రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మెమోను అమలు చేసి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు న్యాయం చేశాయని, మన రాష్ట్రంలో కొందరు ఐఏఎస్‌లకు వర్తింప చేశారని, సామాన్య ఉద్యోగులకు ఈ ప్రభుత్వం వర్తింపజేయాలని కోరారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోగా సిపిఎస్ విధానంను సమీక్షించి మెరుగైన విధానం అమలు చేస్తామని నాయకులు ఇచ్చిన వాగ్దానాన్ని అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా నెరవేర్చాలని పేర్కొన్నారు.

ప్రమాదకరంగా పెదఓగిరాల వంతెన

ప్రజాశక్తి-ఉయ్యూరు : పెదఓగిరాల వద్ద పుల్లేరు కాల్వ వంతెన అప్రోచ్ రోడ్లు కోతకు గురై ప్రమా దాలు జరుగుతున్నాయి. విజయవాడ- మచిలీ పట్నం జాతీయ రహదారి నుండి గ్రామానికి రాకపోకలు ఈవంతెన పై నుండి సాగిస్తుంటారు. బ్రిటీష్ వారి హయంలో నిర్మించినన ఈవంతెన శిధిలావస్థకు చేరుకుంటుండగా గ్రామం వైపు వంతెనకు ఆనుకునిఉన్న అప్రోచ్ రోడ్డు ఇరువైపులా కోతకు గురై అఘాదం ఏర్పడింది. రాత్రివేళ చీకటిలో ద్విచక్ర వాహనాలు, ఆటోలపై వచ్చేవారు గుంతలో పడి ప్రమాదానికి గురవుతున్నారు. అదేవిదంగా వంతెన వద్ద ఎదురెదురు వస్తున్న వాహనాలు తప్పుకునే వీలు లేక గుంతో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈవంతెన పై నుండి గ్రామస్తులు అను నిత్యం బయ టకు వచ్చి వెళ్లవలసి ఉండగా వంతెన వద్ద ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వంతెన అప్రోచ్ రోడ్డుకు సైడ్వాల్ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి : డిఆర్ఓ

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి రక్తదానం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని పరాసుపేట సువర్ణ కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ(ఐ ఆర్ సి ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డిఆర్ఓ ప్రారంభించి రక్తదానం చేశారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక సామాజిక బాధ్యత అని ప్రజలందరూ ఆ దిశగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు. ఐ ఆర్ సి ఎస్ ఒక గొప్ప స్వచ్ఛంద సంస్థని మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు నెలకొల్పబడిందన్నారు. జిల్లా ఐఆర్సిఎస్ అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉంటూ రక్త దానాన్ని అన్ని విధాల ప్రోత్సహిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ రక్తదానం ఒక మహా దానం అని, వాస్తవంగా ప్రకతిలో తయారు చేయడానికి వీలు లేనిదన్నారు. రక్తం గాని నీరు గాని తయారు చేయలేమని, రక్తం కొరత ఎక్కువగా ఉన్నందున ఐ ఆర్ సి ఎస్ ద్వారా రక్తదాన శిబిరం చేపట్టారన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ఐ ఆర్ సి ఎస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్, కెఆర్ఆర్సి ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కె స్వాతి, స్థానిక ప్రముఖులు కుంచె నాని, డాక్టర్లు హనుమంతరావు, శివ ప్రసాద్, ఐ ఆర్ సి ఎస్ సమన్వయకర్త హరికష్ణ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న డిఆర్ఓ

వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - పామర్రు : నేటి కాలంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని గ్రంథాలయ అధికారి వి నాగ సురేష్ అన్నారు. జమీగొల్వేపల్లి శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా శనివారం విద్యార్థులకు సాంకేతికవిద్య-ఆవశ్యకత అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకులు వి.నాగ సురేష్ మాట్లాడుతూ మనం పూర్తిగా డిజిటల్ యుగం లో ఉన్నామని, విద్య, ఉద్యోగం, వ్యాపారం దేనికైనా సాంకేతిక విద్య అవసరమని కంప్యూటర్లు ఆధునిక జీవితంలో అంతర్భాగంగా మారాయని అన్నారుఈ .కార్యక్రమంలో పి. పద్మావతి విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రేట్ 2 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు నిర్వహించారు. అనంతరం క్యారమ్స్, చెస్, క్రికెట్, బాల్ గేమ్స్, మ్యూజికల్ చైర్స్ మొదలగు ఆటలు పోటీలను శనివారం నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు జూన్ 6వ తేదీ ముగింపు రోజున బహుమతులు అందించనున్నట్లు గ్రంథాల అధికారిని తెలిపారు.

పామర్రులో...

లెదర్ ఫుట్‌వేర్ తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లెదర్ ఫుట్‌వేర్ మేకింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం మరియాదేవి తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. లెదర్ ఫుట్వేర్ మేకింగ్ వి ఫోర్ అనే కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో శిక్షణ పొందేవారు పదో తరగతి ఉత్తీర్ణులై 19 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, ఇందుకు ఎస్సీ సామాజిక వర్గాల వారు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ శిక్షణ 45 రోజులపాటు ఉంటుందన్నారు. రెసిడెన్షియల్ ట్రైనింగ్ కు కావలసిన ధవీకరణ పత్రాలు ఎస్ ఎస్ సి మార్క్స్ లిస్ట్ జెరాక్స్ ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రము నాలుగు పాస్వర్డ్ సైజ్ ఫోటోలు అందజేయాలన్నారు. ఎంపిక చేయబడ్డవారు గుంటూరులోని నల్లపాడు వద్ద శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం వసతి కల్పిస్తామని, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు ఎంపీడీవో చెప్పారు. ఇతర వివరాల కోసం 99 487168 88 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని తెలిపారు.

కుట్టు శిక్షణా కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ వెనుబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ద్వారా కెనాల్ బ్రిడ్జి సచివాలయంలో మహిళలకు నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ శిభిరాన్ని ఎంపీడీవో శనివారం ఆకస్మిక తనిఖీచేశారు. శిక్షణతరగతులలో వసతులు, శిక్షణ వివరాలు ట్రైనర్ ను వివరణ అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టీ తనిఖీచేసి శిక్షణ పొందుతున్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని సూచించారు.

కుట్టు శిక్షణ కేంద్రం పరిశీలిస్తున్న ఎంపిడిఒ

సమావేశంలో మాట్లాడుతున్న డియస్‌పి ధీరజ్ వినీల్

పలు చోరీ కేసుల్లో నిందితుల అరెస్టు

- రూ.3 లక్షల విలువైన బంగారం, 562 గ్రాముల వెండి స్వాధీనం

ప్రజాశక్తి - గుడివాడ : పామర్రు సర్కిల్ పరిధిలోని పమిడి ముక్కల, కూచిపూడి పోలీసుల జాయింట్ ఆపరేషన్లో దొరికిన బంగారం, వెండి చోరీ నిందితులను గుడివాడ డియస్‌పి ధీరజ్ వినీల్ మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. శనివారం స్థానిక డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ పగలు కొత్తిమీర, కరివేపాకు అమ్ముతూ రాత్రులు చోరీలు చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను అరెస్టు చేశామన్నారు. కొన్ని కేసులలో అనుమానితుల కోసం వెతుకుతుండగా నాగూర్ భాష, చందు, సలాం, షేక్ బాబావలి అను నలుగురు ముద్దాయిలతో పాటు మరీదు రాకేష్ అనే బాల నేరస్థుడు అనుమానంగా తారసపడ్డారని, వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారు పలు కేసులలో ముద్దాయిలుగా ఉన్నారని తెలిసిందన్నారు. వారి వద్ద నుండి కష్ణాజిల్లాలో పలు కేసులలో చోరీకి గురైన మూడు లక్షల రూపాయల విలువైన 26 గ్రాముల బంగారం, 562 గ్రాములు వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో చందు, షేక్ బాబావాలి ముందుగా పలు ఇళ్లను రెక్కి నిర్వహించి నేరం చేసే ప్రదేశాన్ని నాగూర్ భాష, షేక్ సలాంలకు సమాచారం ఇచ్చి రాత్రిపూట ఇళ్లలోనికి వెళ్లి తలుపులు పగులగొట్టి దొంగతనం చేస్తారని అన్నారు. వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న బంగారం, వెండికి సంబంధించి పలు కేసులు నమోదై ఉండటం వల్ల వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం మొవ్వ కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని, బాల నేరస్తుడు రాకేష్‌ను జువైనల్ హెూంకు తరలించామన్నారు. వీరు చోరీలకు ఉపయోగించే రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పమిడిముక్కల సీఐ, ఎస్ఐ, కూచిపూడి ఎస్సై, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : రక్తదానం ప్రాణదానంతో సమానం అని మచిలీపట్నం ఎంపీడీఓ సి హెచ్ వెంకటేష్ పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సంస్థ ఆద్వర్యంలో శనివారం స్థానిక సువర్ణ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పంచాయతీ కార్యదర్శులు, మచిలీ పట్నం రూరల్ సచివాలయాల్లో పని చేసే ఉద్యోగులు పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారి సి హెచ్ వెంకటేష్ ముందుగా రక్తదానం చేసి ఉద్యోగుల్లో స్ఫూర్తి నింపారు. అయన అందించిన స్ఫూర్తితో పలువురు రూరల్ సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్సులు రక్తదానం చేశారు. జె. సతీష్ కుమార్, పి.శ్రీహరి,ఎ. వెంకటేశ్వ రరావు, టి.దేవేంద్రకుమార్, భట్టా శివ,మోకా రామకష్ణ ప్రసాద్, భానుప్రకాష్, రఘు, గఫ్ఫార్ లు రక్తదానం చేశారు. అనంతరం ఎంపీడీఓ వెంకటేష్ ని రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు సత్కరించారు. మచిలీపట్టణం మండల పంచాయతీ కార్యదర్సుల అధ్యక్షుడు జె. రాధాకష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 50వ డివిజన్‌లో 170, 177 సచివాలయ పరిధిలో రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను కార్పొరేటర్, సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు సైట్ సర్వర్లు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల అప్లికేషన్ ఆన్లైన్ చేయడం ఆలస్యం అవుతుందని లబ్ధిదారులు తెలిపారు. ఉమ్మడి కుటుంబాల్లో ఉండగా కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని వారి కుటుంబ సభ్యులకు పెళ్లయిన కార్డు వేరు చేయడం లేదని తెలిపారు. చిన్నపాటి ఐటీ రిటర్న్ ఉన్నాయన్న పేరుతో సామాన్యులకు రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను జరపడం లేదని తెలిపారు. ఆధార్‌లో అడ్రస్ మార్చలేదని రేషన్ కార్డు మంజూరుకు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఆధార్‌లో అడ్రస్ మార్పులకు మ్యారేజ్ సర్టిఫికెట్లు కావాలని కార్వే సెంటర్లో ఇబ్బందులు పెడుతున్నారని లబ్ధిదారులు సత్యబాబుకు తెలిపారు. పుట్టిన పిల్లలకు ఆధార్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్స్ ఒకేసారి మంజూరు చేసే ప్రక్రియను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 21వ రోజైనా నేటికి ఇంకా కొత్త కార్డులు జారీ చేయలేదని అన్నారు.

విద్యార్థులకు విటమిన్ మందులు పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : వివిధ వ్యాధులు రాకుండా అరికట్టేందుకు ముందస్తుగా విద్యార్థులకు ఆరోగ్య కార్యకర్తలు మందులను పంపిణీ చేశారు. తిరువూరు మండలంలోని చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలోని స్కూలు విద్యార్థులకు ఫ్లోరోసిస్ నివారణ చర్యలో భాగంగా దంత సంబంధమైన వ్యాధులు రాకుండా ఎముకల పటిష్టం కొరకు విటమిన్ సితో పాటు మల్టీ విటమిన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. అన్ని సచివా లయాల పరిధిలోని ఏఎన్ఎంలు వైద్యాధికారి ఎ.కనకదుర్గ భవాని పర్యవేక్షణలో ఈ మందులు పంపిణీ చేసినట్లు హెల్త్ సూపర్ వైజర్ మధు సూదన్ రెడ్డి తెలిపారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : వేసవిలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో తిరువూరు చీరాల సెంటర్‌లో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కేంద్రం కొనసాగుతోంది. ఎండ తీవ్రతను ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ పంపిణీ కేంద్రం ప్రజలకు ఎంతో దోహదపడుతుందని ఆర్యవైశ్య మండల అధ్యక్షులు జంగాల మురళీకష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాళ్ళ సురేంద్ర, కోశాధి కారి పి.వి.రావు, వాసవి సేవాదళ్ చైర్మన్ దోసపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రవి బాబుకు మాతృవియోగం

ప్రజాశక్తి - వత్సవాయి : ఎంఆర్‌పిఎస్, సిఆర్‌పి ఏసుపోగు రవి బాబు తల్లి శనివారం మృతిచెందారు. ఏసుపోగు నాగమ్మ (86) గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నాగమ్మ మృతదేహాన్ని సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, వైసిపి రాష్ట్ర నాయకులు వేల్పుల రవికుమార్, రిటైర్డ్ ఆంధ్ర బ్యాంకు ఏజీఎం కుక్కల సుదర్శనం, జడ్పిటిసి జడ్పిటిసి ఏసుబాబు దేవమని శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొండపాటి సుధాకర్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కోట డానియల్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మందా పిచ్చియా, ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి దావీదు, ఎంపిటిసి కొలిగిపోగు వెంకటేశ్వర్లు ఉన్నారు.

నాగమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

హైవేపై ప్రమాదాలను నివారించాలి: సిపిఎం

పోలీస్ బీట్ ఏర్పాటు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్ వద్ద హైవేపై ప్రమాదాల నివారణ, బారికేడ్ల తొలగింపుపై సిపిఎం ఆందోళన నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ పాల్గొని మాట్లాడుతూ కృష్ణలంక ప్రాంతంలో గత నెల రోజుల్లో రెండు మూడు యాక్సిడెంట్స్ జరిగాయి. రెగ్యులర్‌గా ప్రమాదాలకు కేంద్రంగా ఈ సెంటర్ తయారయ్యింది. హైవేపై వాహనాలు మితిమీరిన వేగంతో నడుస్తున్నాయి. పోలీసు అధికారులు, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు మాత్రం సమస్యకు వాస్తవ నివారణ చర్యలు చేపట్టకుండా ప్రజలను ఇబ్బంది పెట్టే చర్యలుగా హైవేపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. వేల సంఖ్యలో కుటుంబాలు నివాసం ఉంటున్న కృష్ణలంక ప్రాంతాన్ని దిగ్భందనం చేశారు. కేవలం చిన్న సబ్‌వే మాత్రమే నగరంలోకి వెళ్ళేందుకు ఏకైక మార్గంగా ఉండటం వల్ల తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. హైవే పై నాలుగు చోట్ల బారికేడ్లతో మూసివేసి అటువారు ఇటు, ఇటువారు అటు వెళ్ళేందుకు లేకుండా చర్యలు చేపట్టారు. హైవే పై ప్రమాదాలు జరగకుండా ఈ ప్రాంతంలో పోలీస్ బీట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం విఐపి రోడ్లుపై 100 మీటర్లకు ఒక పోలీస్ నగరంలో ఉంటున్నారని, కానీ అత్యంత ప్రమాదకరంగా నిత్యం ప్రమాదాలు జరిగే ప్రాంతంలో పోలీస్ పర్యవేక్షణ, బీట్ తక్కువగా ఉంటుందని, దానిని పెంచాలని డిమాండ్ చేశారు. వాహనాల వేగం తగ్గించేలా ఈ సెంటర్‌లో హైవేపై బ్లింకర్స్ ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర సమయం, అంబులెన్స్ రావాలన్నా, వెళ్ళాలన్నా చుట్టూ తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. పోలీస్ బీట్, హైవేపై బ్లింకర్స్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ట్రాఫిక్ పోలీసులు ఆలోచన చేయాలని, నగర పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ ప్రాంత ప్రజలు రోడ్లు మూసుకుపోయి ఇబ్బందులు పడుతుంటే దీనిపై కనీసం స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎంఎల్‌ఎ ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లు కావాలి కానీ ప్రజల సమస్యలు మాత్రం పట్టవా అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శివర్గ సభ్యులు కోరాడ రమణ, స్థానిక నాయకులు గోపి, రూబెన్, అప్పలనాయుడు, రామకష్ణ, అనిల్, సిద్దు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో మార్పును స్వాగతిస్తాం : ఎంఎల్‌ఎ తాతయ్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గం డీలర్లు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజాభిప్రాయం చేసి రేషన్ పంపిణీ విధానాన్ని మరల రేషన్ షాపుల ద్వారా ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న విధానాన్ని స్వాగతిస్తూ శనివారం పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

డిఫెన్స్ క్లస్టర్‌కు స్థలం కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నందిగామ, జగయ్యపేట నియోజకవర్గాల్లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు కోసం 2,000 ఎకరాల భూమి కేటాయించడం శుభ సంకేతమని ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. ఎంఎల్‌ఎ శ్రీరామ్ రాజగోపాల్ పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నందిగామ మధ్యలో డిఫెన్స్ క్లస్టర్ మంజూరు చేసినందుకు, సిఎం, డిప్యూటీ సిఎంకు, మంత్రి లోకేష్, ఎంపి శివనాథ్‌కు ధన్యవాదాలు తెలిపారు. జగ్గయ్యపేట చుట్టుపక్కల గ్రామాల్లో వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దానిలో ఇండస్ట్రీస్ నెలకొల్పాలని గత టిడిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రికి లేఖ ఇచ్చామని, ఆ లేఖ ద్వారా 2015వ సంవత్సరంలో జగ్గయ్యపేటలో చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం మొదటిసారిగా సర్వే చేసిందని అన్నారు. జగ్గయ్యపేట సర్వేనెంబర్ 93 నందు 498.93 సెంట్లు పరిశ్రమలకు కేటాయించాలని ఇండస్ట్రియల్ మినిస్టర్ వారికి కూడా లేఖను ఇచ్చామన్నారు. ఎపిఐఐసిలో ఉన్న ల్యాండ్ కోర్టు కేసులో ఉందని తెలుపగా, ప్రభుత్వం వారి నుంచి ఆ కోర్టు కేసును పూర్తిగా కొట్టి వేసేలా ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని), తాను ప్రభుత్వ లాయర్లతో మాట్లాడి 10 సంవత్సరాలుగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశామన్నారు. కొన్ని రోజుల క్రితం జగ్గయ్యపేట చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ లక్ష్మీశతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

డిఫెన్స్ హబ్ రాష్ట్రానికి అధునాతన సాంకేతికత, విదేశీ పెట్టుబడులు, వేలాది ఉపాధి అవకాశాలను తీసుకురానుందనిటిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం శ్రీ రఘురామ్ పేర్కొన్నారు. వెల్లడించారు. ఈ క్లస్టర్ ద్వారా 'యువతకు శిక్షణా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పడి, పరిశ్రమల్లో చేరేందుకు అనుకూల వాతావరణం ఏర్పడనుంది. మేధావులు, యువ పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లకు ఇది ఒక గోల్డెన్ ఛాన్స్,' అని శ్రీరఘురామ్ పేర్కొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో మే 25న పిల్లల మిస్సింగ్ డే సందర్భంగా ఈ శనివారం పట్టణంలోని జగ్గయ్యపేట కింగ్స్ స్పోకెన్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూషన్‌లో బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు అధ్యక్షతన పిల్లలకు పిల్లల మిస్సింగ్‌పై నాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు పిల్లల కోసం కొన్ని సూచనల చేశారు. చిన్న పిల్లలు అనుమతి లేని వ్యక్తులతో మాట్లాడవద్దని తెలియని వారి నుండి నుండి బహుమతులు చాక్లెట్లు, బొమ్మలు తీసుకోకూడదని పిల్లలు ఒంటరిగా ప్రయాణించవద్దని పాఠశాల, ట్యూషన్ లేదా ఆటలకు వెళ్తున్నప్పుడు ఎప్పుడూ స్నేహితులు లేదా పెద్దలతో కలిసి వెళ్లాలని తెలిపారు. అత్యవసర సమాచారాన్ని అందించేందుకు పిల్లలు తల్లిదండ్రుల పేరు, ఫోన్ నంబరు, ఇంటి చిరునామా గుర్తుపెట్టుకోవాలని ఎవరైనా బలవంతంగా తీసుకెళ్లేందుకు యత్నిస్తే నాకు తెలిసినవాడు కాదని అని గట్టిగా అరవాలి. ఏమైనా సమస్యలుంటే అత్యవసర నెంబర్లు 100 (పోలీసు), 1098 (చైల్డ్‌లైన్), పిల్లలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మెట్టెల ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు, సీనియర్ న్యాయవాది రాయపూడి శ్రీనివాసరావు, న్యాయవాదులు అన్నెపాగ కరుణశ్రీ, ఉప్పుతోళ్ల అంకమ్మ రాజు, యం.మురళి, యం.నరేష్, విజయ కుమారి, శ్రావణ్ కుమార్, కింగ్స్ స్పోకెన్ ఇంగ్లీష్ డైరెక్టర్ వడ్డేపల్లి అమర్నాథ్ గారు పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తిరువూరు ఫిజికల్ డైరెక్టర్ కొండూరు నాగరాజు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాల యంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. విద్యార్థులచే కథల పుస్తకాలు చదివించి చెప్పించారు.

ఉపాధ్యాయుల బదిలీకి ఆన్‌లైన్ దర్ఖాస్తులు

ప్రజాశక్తి - వీరులపాడు : మండలాల ఉపాధ్యాయుల బదిలీల ఆన్‌లైన్ దరఖాస్తుల సేవలు యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, జిల్లా కార్య దర్శి డి.హరిప్రసాద్, కె.నాగేశ్వర రావు, కామ ప్రభాకర్, మేరుగు.రామారావు, పూలా. వెంకటే శ్వరరావు, ఎస్.వెంకట రామిరెడ్డి పాల్గొన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ సహకారంతో గత వారంలో మండలంలోని బండిపాలెం గ్రామంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా నేత్ర పరీక్షలు చేయగా కంటి లోపాలున్న 92 మందికి శనివారం జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు ద్వారా కళ్లజోళ్లు అందజేశారు. శుక్లాలు, కంటిపొరలున్నవారికి త్వరలో శంకర్ నేత్రాలయం విజయవాడ వారిచే ఆపరేషన్ చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ నెమలి ఎలేశమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీకాంత్ పాల్గొన్నారు.

బోర్ ఏర్పాటుకు చైర్మన్ శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఎనిమిదో వార్డు రైతు పేటలో వార్డు కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణలత, కూటమి నేతలతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి ఎపి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాను సారం వార్డులోని శివాలయం దగ్గర, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం దగ్గర నీటి ఎద్దడి సమస్యను నిరోధించడానికి నూతన బోర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి రూ.3.కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

ఎంఎల్‌ఎ సుజనాకు లారీ ఓనర్ల పరామర్శ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : లండన్ పర్యటనలో గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స అనంతరం కోలు కుంటున్న ఎంఎల్‌ఎ సుజనా చౌదరిని హైదరాబాదులో స్వగృహంలో శనివారం కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అల్లాడ సత్యనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి వజీర్, సభ్యులు సూరపనేని సురేష్, ఎహెచ్‌వి సురేష్, వై.శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శిం చారు.

రేషన్ డీలర్లుతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

1 నుండి రేషన్ డిపోల ద్వారా నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : జూన్ 1వ తేది నుండి బియ్యం కార్డుదారులకు చౌకధరల దుకాణాల ద్వారానే రేషన్ అందజేస్తామని తహశీల్దార్ రామకోటేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు కొత్త మురళీకృష్ణ, కర్రే వెంకటగిరి ఆధ్వర్యంలో డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎండియూ మొబైల్ వాహనాలను రద్దు చేసిందన్నారు. రేషన్ డీలర్లు ప్రజలకు ఎంటివంటి అసౌకర్యం లేకుండా పంపిణి చేయాలన్నారు. సరకుల ధరలు తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జూన్ 1వ తేదీన పండగలా సరకులు పంపిణి చేయాలని సూచించారు. రెవెన్యూ అర్.ఐ నాగబాబు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటిని తొలగించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక బైపాస్-రోడ్డు పూర్గిగా మునిగిపోయి దుర్గంధం వ్యాపించడంతో వాటిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ భవిష్యత్ భద్రతా దళం శనివారం మున్సిపల్ కమిషనర్‌కు పిర్యాదు చేసినట్లు భవిష్యత్ భద్రతా దళం రూపకర్త వై.వి మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డుకు ఇరువైపులా వర్షపు నీరు నిలించిపోయినప్పటికి మున్సిపల్ అధికారులు వాటిని తొలగించడం లేదన్నారు. వెంటనే వాటిని తొలగించాలని కోరుతూ భవిష్యత్ భద్రతా దళం సభ్యులు మొహమద్ తాహైర్‌బాషా, జి.పూర్ణచంద్రరావు, మల్లిపూడి దుర్గారావులు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

రోడ్డుపై కూరుకుపోయిన లారీలు

ఆ రోడ్డుపై ప్రయాణం ప్రమాదమే

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని పలు రహదారులు అధ్వానంగా మారి అడుగడుగునా గుంతలు పడ్డాయి. ఈ మార్గాల్లో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ప్రధానంగా కుదరవల్లి చెట్ల దగ్గర నుండి ఇలపర్రు, లక్ష్మినరసింహపురం వెళ్ళే ప్రధాన రోడ్డు దారుణంగా ఉంది. రోడ్డు పొడవునా పెద్దపెద్ద గుంతలతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. బస్సుల్లో, ఆటోల్లో ప్రయాణించాలంటే ప్రజలు నరకాన్ని చవిచూస్తున్నారు. మోటారుసైకిళ్లపై వెళ్లేవారు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. ప్రభుత్వం ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

చేపలమేత లారీలతో రోడ్డంతా గుంతలే : నందివాడ మండలంలో చాపల చెరువులు అధికంగా ఉండడంతో చెరువులకు మేత తీసుకువెళ్లే క్రమంలో మేత లారీలు భారీ లోడ్లతో వెళ్తుంటాయి. రోడ్డు కెపాసిటీ తక్కువగా ఉన్నందున అధిక శాతం బరువు లారీలు రోడ్డుపై వెళ్లడం ద్వారా భారీ గుంతలు పడి రోడ్డు అధ్వానంగా తయారైంది. వర్షాకాలం వచ్చిందంటే చాలు వాహనాలు ఎక్కడికక్కడ రోడ్డు మధ్యలోఉన్న గుంతలలో ఇరుక్కుని వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు స్పందించి కుదరవల్లి చెట్ల దగ్గర నుండి ఇలపర్రు రోడ్డు, లక్ష్మినరసింహపురం రోడ్లను మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు .

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. శనివారం బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, అద్దేపల్లి గ్రామానికి చెందిన పానుగంటి జయ నటరాజ్ కుమార్, లక్ష్మీ దివ్య దంపతులు వారి కుమారుడు షత్విక్ జయదేవ్ పేరు మీద 1,00,001 రూపాయలు అందించారు. డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు తిమ్మన రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ముందుంటుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. శనివారం పమిడిముక్కలలోని కాలనీలో పర్యటించి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. నాగేంద్ర సుబ్రహ్మణ్యం, గురుందిపల్లి శ్రీనివాస రావు, మైనేని వెంకట నరేంద్ర, పరస సిల్లీ బాబు, ఆముదాలపల్లి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

'కొమ్మారెడ్డి' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి : గత నెలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో తమ పాఠశాల 4వ తరగతి విద్యార్థిని యడవల్లి ఆశ్రిత స్టేట్ 4123 ర్యాంకు సాధించి నిమ్మకూరు, కష్ణా జిల్లా ముసునూరు, ఎన్.టి.ఆర్ జిల్లాల లో గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నందు అడ్మిషన్ పొందుటకు అర్హత సాధించిందని కొమ్మారెడ్డి హైస్కూల్ డైరెక్టర్ శ్రీ కొమ్మారెడ్డి కిషోర్ తెలిపారు. ఇంతటి అత్యద్భు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని యడవల్లి ఆశ్రితను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులను సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.యస్.వి.జి. శోభ , యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి, చైతన్య పాఠశాల హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు అభినందించారు.

28న గన్నవరంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-గన్నవరం : నైపుణ్యాల అభివద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈనెల ఈనెల 28వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు గన్నవరం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి మరియు పీజి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్‌లో రిజిస్టర్ అవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు 94940 05725, 63006 18985, 96666 54641 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సిఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : సీఎం రిలీఫ్ ఫండ్ నిధి కష్టాల్లో ఉన్న పేదలకు పెన్నిధి వంటిదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలోని ప్రజా వేదికలో నియోజకవర్గ పరిధిలోని 15 బాధిత కుటుంబాలకు రూ.8లక్షల49వేల63 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విలేకర్లుతో మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, నాయకులు లింగం ప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా అంకమ్మ తల్లి జాతర ఊరేగింపు

ప్రజాశక్తి-ఉయ్యూరు : అంకమ్మతల్లి జాతరలో భాగంగా శనివారం అమ్మవారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. నాలుగు రోజులుగా జరుగుతున్న జంపాన వారి అంకమ్మతల్లి జాతరకు వంశ స్తులతో పాటు, భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకుంటున్నారు. అమ్మవారి జాతర ఆదివారంతో ముగియ నున్న నేపథ్యంలో పలు ప్రాంతాలనుండి జంపాన వంశస్తులు విచ్చేస్తున్నారు. జంపాన వంశస్తుల ఆడపడుచులు, యువకులు అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చడమే లక్ష్యం

- జివి అకాడమీ విద్యా సంస్థల చైర్మన్ వెంపటి గోపీచంద్

ప్రజాశక్తి-కోడూరు : ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను గ్రామీణ ప్రాంతాలకు పరిచయం చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్న జివి అకాడమీ నూతన ఒరవడితో ముందడుగు వేసింది. కోడూరు మండలంలో ప్రఖ్యాతగాంచిన జివి అకాడమీ విద్యా సంస్థల చైర్మన్ వెంపటి గోపీచంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ నిర్మాణానికి విద్య మార్గదర్శిగా ఉండాలని,. తాత్కాలిక ఫలితాల కోసం జరిగే పరుగులాట కాదు అని బలంగా నమ్మే మా సంస్థ, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జివి అకాడమీ విద్యార్థులు ఎప్పటికీ ఇలా ఓడిపోకూడదు అన్న దఢ నిశ్చయంతో, టీచర్స్ కి ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వడానికి నిష్ణాతులైన కార్పొరేట్ రంగ అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో ఒక సమగ్ర ప్రణాళిక ని అవలంబిస్తోంది అని అన్నారు. పిల్లలు క్లాస్ లో చదివినదానికంటే ప్రాక్టికల్ గా చూసింది ఎక్కువగా గుర్తు ఉంచుకోగలుగుతారు మరియు వారు స్వతహాగా ప్రయత్నం చేసిన దానిని ఇంకా ఎక్కువగా గుర్తు ఉంచుకోగలుగుతారు. అందుకే జివి అకాడమీ లో 7 అంకెల ప్రణాళిక ద్వారా బోధిస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు స్టేజి ఫియర్ పోగొట్టి గ్రూప్ ఎక్సపోజర్ పెంచటం కోసం జిమ్, టాలెంట్ హంట్ ప్రోగ్రామ్స్ నిక్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. మత సామరస్యం పాటిస్తూ వివిధ రకాల పండగలను పిల్లలకి పరిచయం చేస్తూ, విశాలమైన క్రీడా ప్రాంగణంతో ఆటలు సైతం క్రమంగా ఉండేటట్లు చూస్తున్నామన్నారు.

స్కూల్ లెవెల్‌లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేసుకొని టెక్నాలజీలో అత్యంత పట్టు సాధించి సాఫ్ట్వేర్ రంగంలో ఉన్నవారిచే క్లాస్‌లు నిర్వహిస్తున్నా మన్నారు. 2018లో కోడూరులో ఒక బ్రాంచ్ గా ప్రారంభమైన జివి అకాడమీ విద్యాసంస్థ ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో 10కి పైగా బ్రాంచీలతో సామాన్య విద్యార్థులకు కార్పొరేట్ తరహా నూతన విద్యా విధానాన్ని అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి నైపుణ్యాలను మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యం అని జివి అకాడమీ సంస్థల వ్యవస్థాపక చైర్మన్ వెంపటి గోపీచంద్ తెలిపారు.

మొరాయించిన ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి - వత్సవాయి : తెలంగాణ ఆర్టీసీ బస్సు శనివారం మధ్యాహ్నం స్టార్ట్ కాకపోవటంతో మార్గ మధ్యలో ఆగిపోయింది. విజయ వాడ నుంచి ఖమ్మం వెళ్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు పాత వేమవరం- కొత్త వేమవరం గ్రామాల మధ్యలో సెల్ఫ్ దిగిపోవడంతో తెలంగాణ బస్సు ఆగిపోయింది. ఎంతసేపటికి స్టార్ట్ చేసిన స్టార్ట్ కాకపోవటంతో 60 మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందిలో గురయ్యారు. చివరికి ప్రయాణికులు దిగి నెట్టినా కూడా బస్సు ఇంజన్ స్టార్ట్ అవలేదు. అసలే ఉన్న ప్రయాణికులు దిగి ఆటోలో ఆశ్రయిస్తూ గమ్య స్థానాలకు చేరుకున్నారు. తెలంగాణ భాష అక్కడే ఉండిపోయింది ఖమ్మం నుండి మెకానికులు వచ్చేంతవరకు రోడ్డు పక్కనే నిలిపివేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ విజయవాడ వారి ఆదేశాల మేరకు జగ్గయ్యపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 13 వైన్‌షాపులను, రెండు బార్ షాపులను శుక్రవారం రాత్రి జగ్గయ్యపేట ఎక్సైజ్ సిఐ బి.గురవయ్య ఆధ్వర్యంలో సిబ్బంది పెట్రోలింగ్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించారు. బిజినెస్ షెడ్యూల్ ప్రకారం రాత్రి 10 గంటల తరువాత మద్యం అమ్మకాలు చేయవద్దని బార్ షాపులు రాత్రి 11 గంటల తరువాత అమ్మకాలు చేయకూడదని ఆదేశించారు. అనధికారికంగా షాపుల దగ్గర మద్యం సేవించడానికి అనుమతించొద్దని, నిబంధనలను ఉల్లంగిచిన వారి పైన ఎక్సైజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

దరఖాస్తుదారులను కలిసిన ఎంపిడిఒ నితిన్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈ నెల 19న జగ్గయ్యపేటలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో అర్జీలు పెట్టుకొన్న ధర్మవరప్పాడు తండా, కె.అగ్రహారం, బలుసుపాడు, అనుమంచిపల్లి, షేర్ మొహమ్మద్ పేట, తిరుమలగిరి, వత్సవాయి మండలం దేచూపాలెం గ్రామాల్లోని అర్జీదారుల వద్దకు శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ వెళ్లి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

42 మందికి జరిమానా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : హెల్మెట్ ధరించని వాహనదారులపై స్పెషల్ డ్రైవ్‌ను శనివారం భవానీపురం పోలీసులు నిర్వహించారు. విజయవాడ పోలీస్ కమిషనర్ డాక్టర్ రాజశేఖర్ ఆదేశాల మేరకు వెస్ట్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ దుర్గారావు పర్యవేక్షణలో భవానీపురం ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ అనూష, ప్రకాష్ రావు, రవితేజ, సిబ్బందితో కలిసి వెంకటేశ్వర ఫౌండ్రీ జంక్షన్ వద్ద హెల్మెట్ ధరించని వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 42 మంది వాహనదారులకు జరిమానా విధించారు.

టిడిపి మండల, పట్టణ అధ్యక్షుల ఎన్నిక

ప్రజాశక్తి - నందిగామ : టిడిపి నందిగామ మండల అధ్యక్షుడుగా వీరంకి వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా తోట నాగమల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ అభినందించారు. నందిగామ పట్టణ అధ్యక్షులుగా ఏచూరి రామకృష్ణను టిడిపి నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా కాసర్ల లక్ష్మీనారాయణను, ఉపాధ్యక్షులుగా కొప్పాకుల (ఏ వన్) శ్రీనివాసరావు టిడిపి నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చిత్తరంజన్ గ్రంథాలయంలో పలు కార్యక్రమాలు

శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

విజయవాడ : చిత్తరంజన్ గ్రేడ్-2 శాఖా గ్రంథాలయం సత్యనారాయణపురంలో శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా రిసోర్స్ పర్సన్స్ చే భగవద్గీత శ్లోకాలు, నీతి కథలు, మ్యాథమెటిక్స్, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్‌లలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. తదుపరి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇడ్యూ ఇనో రోబోట్స్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ సౌజన్యంతో మేనేజింగ్ డైరెక్టర్ షేక్.బాజీ బాషా మినీ రోబోట్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ రోబోటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, 3డి-ప్రింటింగ్ వంటి అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. హ్యాండ్ జెస్టర్స్ మిమిక్ రోబోట్ (హ్యాండ్), బై-పెడల్ రోబోట్, బిల్డింగ్ బ్లాక్స్, గేర్లు, యాక్చుయేటర్స్, సన్సార్స్, మైక్రో కంట్రోలర్, 4 మైక్రో ప్రాసెసర్ల గురించి డెమో ఇచ్చారు. విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పైన పేర్కొన్న అంశాల్లో పాల్గొని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నామని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో లభించే నీతి కథలు, జాతీయ నాయకుల చరిత్రలు, జీకే, తదితర పుస్తకాలతో పాటు ఇటువంటి సాంకేతిక విజ్ఞానాన్ని అందించే (రోబో) వంటి విషయాలు కూడా తెలుసుకోవాలని అన్నారు. రోబోట్స్ వ్యవసాయం, ఇతర రంగాల్లో సామర్థ్యం, భద్రతను, సాంకేతికతను పెంచుతాయని, అదే సమయంలో అంతరిక్ష పరిశోధన, విపత్తు ప్రతిస్పందనలో కూడా కీలక పాత్ర వహిస్తాయన్నారు. ఈ సాంకేతిక విజ్ఞానాన్ని తెలుసుకోవడానికి వేసవి విజ్ఞాన తరగతులు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ తరగతులు రేపు కూడా నిర్వహించబడతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులందరూ పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ టి.సాయి సుబ్బన్న, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కె.శేష బాల, రిటైర్డ్ ఉద్యోగి ఆర్.శ్రీనివాసులు, ఇంటర్ విద్యార్థిని ఎండి అమీనా, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు, రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే మంజూరు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొలగించిన ఆయాను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద బాధిత కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 6వేలు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నా జీతాలు చెల్లించకపోతే కార్మికులు ఎలా బతుకుతారని వారు ప్రశ్నించారు. ప్రతి 50 మంది పిల్లలకు ఒక ఆయాను నియమించాలని, గుర్తింపు కార్డులు, ఇఎస్ఐ, పిఎఫ్, సిక్ లీవ్‌లు తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు స్కూల్ ఆయాలను పాఠశాలకు రప్పించి పనిచేయిస్తున్నట్లు తెలిపారు. కానీ వారికి 6వేలు కూడా ఉవ్వకుండా కేవలం 3వేలు మాత్రమే ఇవ్వడం అన్యాయమని అన్నారు. కంచికచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు సంవత్సరాలుగా యాదల శీనమ్మ స్కూల్ ఆయాగా పనిచేస్తూ, చాలీచాలని జీతాలతో తన కుటుంబాన్ని పోషించుకుంటుందని అలాంటి కార్మికురాలిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూన్ మొదటి తేదీ నుండి రావద్దని చెప్పడం సరికాదని అన్నారు. కార్మికురాలు ప్రశ్నించగా ఎంఇఒ వద్దని చెప్పారని ప్రధానోపధ్యాయులు చెప్పారని ఆమె తెలిపింది. వెంటనే అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని కార్మికులను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం యూనియన్ మండల కార్యదర్శి వై.యశోద, శీనమ్మ, రజిని, షేక్. ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

అధిక లోడు లారీలతో వాహనదారులకు ఇక్కట్లు

ప్రజాశక్తి - వత్సవాయి : లింగాల వద్ద కాజ్ వే నిర్మాణ పనులు జరగటంతో అటువైపు వెళ్తున్నా వాహనాలను పెనుగంచిప్రోలు మీదగా కొత్త వేమవరం పాతవేమవరం గుండా వత్సవాయి చేరే విధంగా అధికారులు వాహనాలు మళ్ళించారు. ఈ రహదారి గుండా భారీ వాహనాలు సిమెంటు లారీలు, జిప్సంతో లారీలు ట్యాంకర్ల సైతం ఈ రహదారి గుండా వెళ్ళటంతో ఎదురుగా చ్చే వాహనాలు తొలగటానికి వీలు లేకుండా పోయింది. ఈ రహదారి సింగిల్ రహదారి కావడంతో వాహనదారుల ప్రయాణం అంతా అంతా కాదు. ఖమ్మం వరంగల్ కొత్తగూడెం, పాల్వంచ, వైరా, మణుగూరు, పాల్వంచ తదితర ప్రాంతాల నుంచి బొగ్గు లోడులతో జగ్గయ్యపేట సిమెంట్ ఫ్యాక్టరీలకు రవాణా అవుతున్నాయి. హెవీ లోడులతో ఈ రహదారి గుండా రావడంతో రెండు వైపులా వచ్చే వాహనాలు తొలిగే పరిస్థితి లేకుండా పోయింది. జగ్గయ్యపేట నుంచి సిమెంటు లోడలతో, ఏ విధంగా కంకరలోడులతో పాత వేమవరం కొత్త భీమవరం మీదుగా వెళ్లడంతో ఇటు తొలిగే పరిస్థితి లేక ఈ రహదారి గుంటలు మయంగా పడటంతో వాహనదారులు ప్రయాణం చేయాలంటేనే నాన అవస్థలు పడుతున్నారు. దగ్గరలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి పుణ్యక్షేత్రం ఉండటంతో యాత్రికులు సైతం ఆదివారం, గురువారం, మంగళవారం, సైతం ఈ ఆధార్ గుండానే వెళ్లాల్సి వస్తుంది. ద్విచక్ర వాహనాలు, కార్లు, టాటా ఏసీలు, ఆటోలు, బస్సులు, లారీలు, ట్యాంకర్లు, సైతం ఈ రహదారి గుండానే వెళ్తున్నాయి. పాత వే దగ్గర రెండు కిలోమీటర్ల పొడవునా గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వర్షాలకు రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. ఆర్అండ్‌బి అధికారులు నామమాత్రంగా కంకర పోసి వదిలేశారు. దీంతో ఈ రహదారిపై హెవీ వాహనాలు వెళ్తుండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు తొలగించడం కోసం కొంచెం పక్కకు వెళ్లడంతో మార్జిన్‌లో దిగుబడి పోతున్నాయి. విద్యుత్ స్తంభాలకు తగులు తున్నాయి. విద్యుస్తంభాలు సైతం విరిగిపోతున్నాయి. దీంతో ట్రాఫిక్ కిలోమీటర్ల దూరం ఆగిపోతుంది. అధికారులు ఎప్పటికైనా స్పందించి ఈ రహదారిలో భారీ వాహనాలను రాకుండా వేరే మార్గంగా మళ్ళించాలని మినీ వాహనాలు బస్సులు కార్లు ఆటోలు, మాత్రమే నడిపించాలని వాహనదారులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

అధికారులు ఈ రహదారి నిర్మాణం కోసం వెంటనే స్పందించాలని సిపిఎం మండల కార్యదర్శి బి.రాము డిమాండ్ చేశారు. ఈ రహదారి గుండా రాకపోకలు సాగటంతో రద్దీ పెరిగిందని అధికారులు స్పందించి రోడ్డును వెడల్పు చేయాలని ప్రయాణికులు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ట్రాఫిక్ ఏర్పడటంతో కిలోమీటర్ సైతం వాహనాలు నిలిచిపోతున్నాయని ఈ రహదారి క్లియర్ కావడం కోసం రెండు మూడు గంటలు వెయిట్ చేయాల్సి వస్తుందని ఈ రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

అభ్యాస చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బెంజ్ సర్కిల్ వద్దగల రిజిస్ట్రేషన్ కార్యాలయం రోడ్డులో అభ్యాస చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ అదోలసెంట్ గైడెన్స్ సెంటర్ శనివారం ఎంఎల్ఎ గద్దె రామ మోహన్ ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆశ్రిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్లినిక్ చిన్న పిల్లలలో వచ్చే సమస్యలకు ముందుగానే గుర్తించి తగు విధంగా చికిత్స అందిస్తారని గద్దె రామ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.రామారావు, చిన్న పిల్లల వైద్యులు ఆర్.వేంకటేశ్వరరావు, పలువురు వైద్యులు.నగర ప్రముకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా శనివారం పుస్తక పఠనం చేయించారు. డి.రామలక్ష్మీపతి విద్యార్థులకు యోగాలో మెడిటేషన్ వల్ల ఉపయోగాలు తెలియజేసి మెడిటేషన్ చేయించారు. అనంతరం ఉపాధ్యాయురాలు కె.పుష్పలత మై సెల్ఫ్ వ్యక్తిగత పరిచయం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జె శ్యామల, రమేష్, రాము పాల్గొన్నారు.

కృత్రిమ అవయవాలు అందజేత

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలం ఆలూరుపాడు గ్రామానికి చెందిన యాద గోపాలకృష్ణ గత రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ తగలటంతో కాళ్లు, చేతులు కోల్పోయాడు. దీంతో ఈ నెల 19న జగ్గయ్యపేట పట్టణంలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కత్రిమ అవయవాలు అందజేయాలని బాధితుడు దరఖాస్తు చేసుకున్నాడు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు, వత్సవాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇన్చార్జి నితిన్ స్వగృహానికి వెళ్లి అతనితో మాట్లాడి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అవయవాలు అందజేయనున్నట్లు ఎంపిడిఒ జి.నితిన్ తెలిపారు. బాధితుని స్వగృహానికి వెళ్లి అతనితో మాట్లాడి శనివారం కృత్రిమ అవయవాలు అందజేశారు.

కల్వర్టు ప్రారంభం

ప్రజాశక్తి - వత్సవాయి : నూతనంగా కల్వర్టును ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శనివారం ప్రారంభించారు. సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం తెలిపారు. శనివారం మండల కేంద్రమైన పెనుగంచిప్రోలలో, పెనుగంచిప్రోలు నుండి ముండ్లపాడు వెళ్లే రోడ్డులో కల్వర్టు కోటి రూపాయలతో నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కల్వర్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రహదారుల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ రాజగోపాల్

రాజశేఖర్ స్వామి ఆలయ హుండీలు లెక్కింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని రాజరాజేశ్వరి సహిత శ్రీ రాజశేఖర్ స్వామి వారి దేవాలయంలోని హుండీలను లెక్కించారు. శనివారం మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు సమక్షంలో కుండీలను లెక్కించగా రూ రెండు లక్షల 91 వేల 154 రూపాయల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. గతంలో 12 నెలల కాలానికి 1,61 లక్షల ఆదాయం రాగ ఈసారి 16 నెలలకు గాను రెండు లక్షల 91 వేల 154 రూపాయల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. గతం కంటే స్వల్పంగా ఆదాయం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కష్ణ సామ్రాజ్యం ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

పరామర్శ

ప్రజాశక్తి - పామర్రు : పామర్రు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి తల్లి మృతిచెందగా ఆమె భౌతికఖాయాన్ని పామర్రు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ శనివారం సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పామర్రు ఎంపీపీ.దాసరి అశోక్ కుమార్, వైస్ ఎంపీపీ. ఆరేపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఆరుమళ్ళ చిన్న, అప్పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : ప్రయాణికుల సౌకర్యార్థం మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కేంద్రం కొనసాగుతోంది. శనివారం దాతల సహకారంతో 300 మందికి మజ్జిగ అందజేశారు. మడుపల్లి బాలకష్ణ, కర్ర వరప్రసాద్, వీసం ప్రసాద్ పాల్గొన్నారు. మానవతా సేవా సంస్థ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించడం పట్ల బాలకష్ణ అభినందనలు తెలిపారు.

వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందిస్తాం

ప్రజాశక్తి - గుడివాడ : వీధి వ్యాపారు స్థులను గుర్తించి వారికి ఐడి కార్డులను తక్షణమే అందిస్తామని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ తెలిపారు. శనివారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో వీధి వ్యాపారు స్థులతో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, టౌన్‌ప్లానర్ యేసుబాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్, బసవేశ్వరరావు, సిటీ మిషన్ మేనేజర్లు కొండపల్లి శ్రీనివాస్, ప్రతిమ వీధి వ్యాపారస్థుల సర్వే గురించి చర్చించారు. సర్వే అనంతరం వీరికి ఐ.డి. కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్స్ అందజేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సం సందర్భంగా ప్రభుత్వం ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగా మాసోత్సవం నిర్వహించాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. ఈ సందర్భముగా సచివాలయ సెక్రటరీలు పట్టణ ప్రజలు యోగాలో పాల్గొనే విధంగా ఇంటింటికీ వెళ్ళి సర్వేచేస్తున్నారన్నారు. ఆసక్తి గల వారు యోగాలో పాల్గొనుటకు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని సూచించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : బీచ్ ఫెస్టివల్ విజయవంతానికి జనసైనికులు ప్రతి ఒక్కరు కషి చేయాలని మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డిసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పేర్కొన్నారు . శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో మచిలీపట్నం నియోజకవర్గం టౌన్ రూరల్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ జూన్ 6,7,8 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయడంలో కూటమిలో భాగంగా మన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మచిలీపట్నం మరోసారి బీచ్ ఫెస్టివల్ ద్వారా చరిత్రకెక్క నున్నదని అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, మహమ్మద్ సమీర్, పినిశెట్టి వేణు, కూనపురెడ్డి ప్రసాద్, జన్నునాగరాజు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : విద్య మాత్రమే జీవిత స్థితిగతులను మారుస్తుందని కాకినాడ డిఆర్‌డిఎ పి డి జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం లోని స్థానిక యు టి ఎఫ్ కార్యాలయంలో ఎస్ ఎస్ సి 2025 లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదరికం విద్యకు ఆటంకం కారాదని ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని దానిద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు బి.శ్యాం కుమార్ గుడివాడ,అంకాలజిస్ట్ వి వి నరసింహారావు మచిలీపట్నం, అసోసియేషన్ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు జి వి

ఎస్ రామకష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు, రాష్ట్ర కోశాధికారి టి చంద్రశేఖర్,సభ్యులు,విద్యార్థిని విద్యార్దులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 530 మార్కులు దాటి ప్రతిభ చాటిన గవర్నమెంట్ స్కూల్లో చదివిన పద్మశాలి విద్యార్థులు 9 మందికి 27,000 నగదు, మెమోంటో శాలువా, పుష్పగుచ్చంతో సత్కరించారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ పరిధిలోని మైనార్టీ సోదరుల సంక్షేమం, అభ్యున్నతికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక 1టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోగల గుల్జార్‌చౌక్ మసీదు పరిశీలించి, మైనార్టీ పెద్దలతో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న మసీద్ కాంప్లెక్స్‌లోని 28 దుకాణాలను ఎమ్మెల్యే రాము పరిశీలించి దుకాణ అద్దెదారులు, మసీదు పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ సోదరుల మనోభావాలను గౌరవిస్తూ, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. టిడిపి నాయకులు చేకూరు జగన్మోహ నరావు, మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీం, జానీ షరీఫ్, నూర్, జహెూర్, రసూల్ పాల్గొన్నారు.

యోగా ట్రైనర్లను తయారు చేయాలి : డిఆర్ఓ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : యోగాలో శిక్షణ పొంది గ్రామ స్థాయిలో ట్రైనర్లను తయారు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు యోగా మాస్టర్ ట్రైనర్లకు సూచించారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో న్యూఢిల్లీ ఆయుష్మ శాఖ వారి ఆధ్వర్యంలో వర్చువల్ గా యోగ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో వివిధ శాఖల ఉద్యోగులు యోగ శిక్షణ కలిగి నమోదుకాబడిన 100 మంది యోగా మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ నుండి యోగ ఆంధ్ర కార్యక్రమం మొదలైందన్నారు. ఇందులో భాగంగా తొలి రోజున యోగ ప్రోటోకాల్ అనుసరిస్తూ కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం వచ్చే జూన్ నెల 21వ తేదీ 11వ అంతర్జాతీయ దినోత్సవం వరకు జరుగుతుం దన్నారు. యోగ మాస్టర్ ట్రైనర్లు ఇక్కడ బాగా శిక్షణ పూర్తి చేసుకుని మండలాలకు వెళ్లి అక్కడ గ్రామస్థాయిలో యోగా ట్రైనర్ లకు శిక్షణ ఇచ్చి సిద్ధం చేయాలన్నారు.వారు ఆ ట్రైనర్లు గ్రామాల్లో ప్రతి 50 నుంచి నూరు మంది కుటుంబాలకు యోగా లో శిక్షణ ఇస్తారన్నారు. ఆ విధంగా అందరూ శిక్షణ పొంది వచ్చే జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున వారి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు .జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శర్మిష్ట మాట్లాడుతూ యోగా వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఊపిరితిత్తుల వ్యాధులున్నవారు యోగ చేసినట్లయితే ఆరోగ్య సమస్య కొంతవరకు తగ్గుతుందని, ఆహారం అరుగుదల తక్కువగా ఉన్నవారు, కీళ్ల నొప్పులు ఉన్నవారు యోగ చేసినట్లయితే ఆ సమస్యలు తగ్గు ముఖం పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి జావేద్ ఖాన్, వైద్య ఆరోగ్య, ఆయుష్, పోలీస్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

5 లోగా ఆధార్ సీడింగ్ చేసుకోవాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రాష్ట్ర సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్‌కు బ్యాంక్ అకౌంట్‌ను అను సంధానం, ఎన్‌పిసిఐ లింకేజ్ చేయుటకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని పోస్టల్ డిపార్ట్మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం సందేశం ఇచ్చినట్టు మచిలీపట్నం డివిజన్ సూపరింటెండెంట్ బి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించదలచిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్ పి సీ ఐ మ్యాపర్ లో ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందని, అయితే మన రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరంలోనే జి ఎస్ దబ్ల్యు ఎస్ డిపార్ట్మెంట్ మరియు పోస్టల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించినట్లు చెప్పారు. ఇంకా లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కానీ కారణం గా పోస్టల్ డిపార్ట్మెంట్ ను సచివాలయ యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీ లోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్ పి సి ఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. కావున ఆధార్ సీడింగ్ కాని వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసు ను సంప్రదించాలని కోరారు.

బొగ్గరపు సోదరులను సన్మానిస్తున్న కళా పీఠం అధ్యక్షుడు

పలువురుకి సన్మానం

ప్రజాశక్తి-పామర్రు : సోదరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పామర్రు ఘంటసాల కళా పీఠం ఆధ్వర్యంలో పలువురు సోదరులకు శనివారం సన్మాన కార్యక్రమాలు జరిగాయి. ఘంటసాల కళా పీఠం అధ్యక్షులు వెంకట మురళీకష్ణ తమ సంఘ సభ్యులతో కలిసి నాంచారయ్య బ్రదర్స్, తాళ్లూరి నరేష్ బ్రదర్స్,ముప్పుడి బ్రదర్స్, బొమ్మిశెట్టి చంద్రమౌళి బ్రదర్స్, బొగ్గరపు బ్రదర్స్ లను దుశ్యాలువాలు కప్పి సన్మానించారు. న్ని
పురస్కరించుకుని పామర్రు ఘంటసాల కళా పీఠం ఆధ్వర్యంలో పలువురు సోదరులకు శనివారం సన్మాన కార్యక్రమాలు జరిగాయి. ఘంటసాల కళా పీఠం అధ్యక్షులు వెంకట మురళీకష్ణ తమ సంఘ సభ్యులతో కలిసి నాంచారయ్య బ్రదర్స్, తాళ్లూరి నరేష్ బ్రదర్స్,ముప్పుడి బ్రదర్స్, బొమ్మిశెట్టి చంద్రమౌళి బ్రదర్స్, బొగ్గరపు బ్రదర్స్ లను దుశ్యాలువాలు కప్పి సన్మానించారు.

శ్రీనివాసరావు మృతికి సంతాపం

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బూర.శ్రీనివాసరావు (55) హఠాన్మరణం ఎంతో బాధకారం అని స్థానిక 23 వ డివిజన్ టిడిపి ఇన్చార్జి చింతా. చిన్ని అన్నారు. 23 వ డివిజన్ చిన ఉల్లింగి పాలెంకు చెందిన బూర.శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈయనకు భార్య ,ఇరువురు కుమారులు ఉన్నారు. శ్రీనివాసరావు టిడిపి తొలినాళ్ళ నుండి పార్టీ సభ్యునిగా పార్టీ కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొనేవారని స్థానిక పార్టీ వర్గాలు తెలిపాయి.ఆయన మతదేహాన్ని డివిజన్ ఇన్చార్జి తో పాటు, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అద్దేపల్లి నాగేశ్వరావు, సలీం, పార్టీ నాయకులు సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

‘వేదిక’లో మహిళల కన్నీరు

వీక్షణం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న ఫిర్యాదులను చూస్తే వివిధ శాఖల్లో ఎంత నిర్లక్ష్యం, అవినీతి నెలకొని ఉంటుందో స్పష్టమవుతోంది. కుప్పలు తెప్పలుగా వస్తున్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సిబ్బంది సరిగా స్పందించడంలేదనే విషయం కొన్ని సంఘటనలు విధితం చేస్తున్నాయి. ఈనెల 19వ తేదీన మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)లో పలువురు మహిళలు తమ సమస్యలు చెప్పుకుని కన్నీరు పెట్టుకోవడం వారి సమస్యల తీవ్రకు అద్దంపడుతోంది. ఓ మహిళ.. “ఇవి నా చెవి బంగారు కమ్మలు. నా దగ్గర డబ్బుల్లేవు.. అందుకే ఈ బంగారం తీసుకొని నాకు న్యాయం చేయండి.’ అంటూ అధికారుల ముందే వాటిని తీసి టేబుల్‌పై పెట్టిన ఘటన అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. చెవి దిద్దులు తీసుకుని ‘నా పని చేసి పెట్టండి’ అంటూ కృష్ణాజిల్లా గూడూరు మండల తరకటూరు గ్రామానికి చెందిన భువనేశ్వరి వేడుకున్న తీరు ఈ వ్యవస్థలో జవాబుదారీతనం లేదనడానికి నిదర్శంగా నిలిచింది. ‘మా తాత యల్లంశెట్టి గాంధీ వద్దే నేను పెరిగాను. తాతగారి తండ్రి పేరిట గ్రామంలో కొంత స్థలం ఉండేది. దానిని ఆయన సోదరులు బలవంతంగా తీసుకుని వేరేవారికి అమ్మేశారు. నేను కోర్టుకు వెళ్లగా తీర్పు నాకు అనుకూలంగా వచ్చింది. కానీ కోర్టులో కేసు జరుగుతుండగానే కొందరు రాజకీయ నాయకుల అండతో మా స్థలంలో ఇల్లు కట్టుకున్నారు. ఇంటి పన్ను లేకపోయినా నీటి కుళాయి కనెక్షన్లు ఇప్పించారు. మా ఆస్తిలో అక్రమంగా ఉంటున్న వారికి ఎలా ఇంటి పన్ను ఇచ్చారని, వాటి వివ రాలు ఇవ్వాలని నేను అర్జీ పెట్టుకుని, ఆర్డీవోను రెండుసార్లు కలిశాను. ఆమె సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. పంచాయతీ అధికారులకు విషయాన్ని చెప్పి ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు. అయినా అక్కడి అధికారులు స్పందించకపోవడంతో మరోసారి అర్జీ పెట్టుకొని అధికారులకు గోడు వెళ్లబోసుకున్నాను. అయినా ఫలితం లేకపోయింది. మాకు డబ్బులు ఇస్తేనే నీ పని జరుగుతుందంటూ.. గ్రామంలోని కొందరు నాయకులు, అధికారులు డిమాండ్ చేస్తున్నారు. నాకు వెనుక ముందు ఎవరూ లేరని తెలిసి బెదిస్తున్నారు. నెలల తరబడి తిప్పుతున్నారు. కనీసం సరైన ఎండార్స్మెంట్ ఇవ్వట్లేదు. అందుకే విసిగిపోయి.. నా చెవి దిద్దులు తీసి అధికారులు ముందు పెట్టాను.’ అంటూ.. భువనేశ్వరి వాపోయింది. దీంతో మహిళ అర్జీని పరిశీలించిన ఆర్డీవో స్వాతి పంచాయతీ అధికారులను పిలిచి ఎన్ని సార్లు చెప్పినా ఎందుకు సరైన ఎండార్స్మెంటు ఇవ్వలేదంటూ మందలించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సమస్యను పరిష్కరిస్తామని, చెవి దిద్దులు తీసుకోబోమని ఆర్డీవో స్వాతి ఆమెకు నచ్చజెప్పాల్సి వచ్చింది.

అలాగే మరో మహిళ తన ఇంటి స్థలంతోపాటు ఉన్న 20 సెంట్లు పొలాన్ని లాక్కోవాలని చూస్తున్నారని, –పై దాయాదులు కన్ను పడి లాక్కోవాలని చూస్తున్నారని, భర్తను కోల్పోయి ఒంటరిగా ఉంటున్న 80 ఏళ్ల వద్ధురాలు మొరపెట్టుకుంది. చల్లపల్లి గ్రామానికి చెందిన పోలిమెట్ల సంతోషం పాగోలు రెవెన్యూ గ్రామ పరిధిలో 20 సెంట్లు మాగాణి, చల్లపల్లిలో ఐదు సెంట్లు ఇళ్ల స్థలం ప్రభుత్వం మంజూరు చేసింది. సంతోషం సామ్యూల్ దంపతులకు పిల్లలు లేకపోవడం, 2008లో సామ్యూల్ చనిపోవడంతో ఈ ఆస్తుల కోసం పలువురు ఆక్రమించే ప్రయత్నాలు మొదలు పెట్టారని సంతోషం వాపోయింది. తప్పుడు కాగితాలు సృష్టించి కోర్టు కేసులతో వేధిస్తున్నారని మొరపెట్టుకుంది. మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామానికి చెందిన మండవ శ్రీలక్ష్మి... “సర్వే పేరుతో మా భూమిలోకి వెళ్లే దారిని మూసేశారు. దీనిపై కలెక్టర్‌కు అర్జీ పెట్టుకున్నాం. ఈ సమస్యను పరిష్కరించాలని మోపిదేవి తహసీల్దార్‌ను కలెక్టర్ ఆశించారు. కానీ తహసీల్దారు పట్టించుకోకుండా మా పొలంలోకి దారి ఇప్పించకుండా తిప్పుతున్నారు. నేను హైదరాబాద్లో ఉంటే... సర్వే పేరుతో పదే పదే పిలిపిస్తున్నారు. మాకు న్యాయం చేయాలి’ అని కన్నీరు పెట్టుకుంది. ‘పొలం వద్దకు వెళ్లనివ్వడంలేదు.. న్యాయం చేయండి’ అంటూ వేడుకుంది. పొలం వద్దకు వెళ్లడానికి దారిలేదని చెబుతూ తనను అడ్డగిస్తున్నారని, పొలం సాగు చేసుకోనివ్వ బోమని బెదిరిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరింది. మచిలీపట్నం చిలకలపూడి నివాసి కే దేవి... “నాకు ఇంటి స్థలం లేదు, స్థలం కోసం సచివాలయంలో అర్జీ పెట్టుకున్నాను, ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదు, నాకు చేయి కూడా విరిగింది, నా కుంటుంబం అద్దె ఇంట్లో నివసిస్తోంది, అద్దెలు కట్టుకోలేక పోతున్నాం” అని ప్రాధేయపడింది.

ఇలా అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవట్లేదు. పలువురు మండల, గ్రామ స్థాయిలో అధికారులు ప్రజాసమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే దానిపై పై ఘటనలే ఉదాహరణలుగా నిలుస్తాయి. ఈ నేపథ్యంలో బాధితులు అధికారుల వద్ద తమ గోడు వెళ్లబోసుకుంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు. స్థానిక రాజకీయ నాయకులు, అధికారులు వేధిస్తున్నారని, ఎన్నిసార్లు తిరిగినా అధికారులు పట్టించుకోవట్లేదని ఆవేదనతో కన్నీరు పెట్టుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం తరచూ జరుగుతుండడం శోచనీయం. వచ్చిన ఫిర్యాదులకు ‘వేదిక’లో పరిష్కారం చూపితేనే ఆ కార్యక్రమానికి సార్థకత ఏర్పడుతుంది. లేకపోతే ఎన్ని ‘వేదిక’లు నిర్వహించినా ప్రజలకు ప్రయోజనం శూన్యంగా ఉంటుంది.

- ఎం.బి.నాథన్

కరాటే సాధనతో ఆత్మస్థైర్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పాఠశాల దశ నుంచి కరాటే సాధన చేయడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని కె.బి.ఎన్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత కరాటే తరగతుల్లో శిక్షణ పొంది, వివిధ బెల్ట్ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులకు బెల్ట్‌లు శనివారం అందించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ కరాటే సాధన ద్వారా శారీరకంగా చక్కటి ఆరోగ్యం పొందవచ్చని, క్రమశిక్షణ కూడా అలవాటవుతుందన్నారు. హిందూ హైస్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా తమ కళాశాల పక్షాన పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మానసిక దృఢత్వానికి కరాటే సాధన దోహదం చేస్తుందన్నారు. అనంతరం, విద్యార్థులకు బెల్ట్‌లు అందించి, అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, కరాటే శిక్షకురాలు జి.వరలక్ష్మీ దేవి పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - తిరువూరు : ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆటోలో నుండి బియ్యాన్ని తిరువూరు మండలంలోని కోళ్ల ఫారానికి తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సివిల్ సప్లై డిటి శ్వేత బియ్యాన్ని పరిశీలించి ప్రభుత్వానికి చెందిన రేషన్ బియ్యమని నిర్ధారించటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎంపియుపి పాఠశాలలో ఉర్దూ పోస్టు కేటాయించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పరిధిలోని పశ్చిమ ఇబ్రహీంపట్నం ఎంపియుపి పాఠశాలలో ముస్లిం మైనార్టీలకు ఉర్దూ చదువుకునే అవకాశం కల్పించాలని ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సర్వర్ సాహెబ్ (గోరె) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో మెజార్టీ ముస్లిం జనాభా ఉన్నారు. ముఖ్యంగా ముస్లిం బాలికలు చదువుకునే అవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. స్థానిక పాఠశాలలో ఎస్‌జిటి ఉర్దూ పోస్టు కేటాయిస్తే బాలికలు కూడా తమ చదువు కొనసాగించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రాంతీయ, అధికారిక భాష తెలుగు కాగా ద్వితీయ భాషగా ఉర్దూను గుర్తించారన్నారు. ముస్లిం సమాజంలో మహిళలు ఉర్దూకు మాత్రమే ప్రాధాన్యమిస్తారని, చదువుకోవాలని ఆసక్తి ఉన్నా స్కూల్‌లో ఉర్దూ బోధన లేక బాలికలు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ఇక్కడి పాఠశాలలో ముస్లిం పిల్లలు సైతం అధికంగా ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్దుబాట్లలో భాగంగా పశ్చిమ ఇబ్రహీంపట్నం ప్రాంతానికి ఎస్‌జిటి ఉర్దూ పోస్టు కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

24వ తానా మహాసభకు నెట్టెంకు ఆహ్వానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 2025లో డెట్రాయిట్ నగరంలో నిర్వహించే తానా 24వ మహాసభలకు అతిథిగా రావలసిందిగా తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం, తానా సభ్యులు చిరంజీవి రెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం శ్రీరఘురామ్‌ను కోరారు. శనివారం విజయవాడలో శ్రీరఘురామ్‌ను ఆహ్వానించారు.

థైరాయిడ్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రపంచవ్యాప్తంగా సుమారు 20 కోట్ల మంది, భారతదేశంలో 4.2 కోట్ల మంది థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్నారనీ, థైరాయిడ్‌పై అవగాహన అవసరమని ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఎండో క్రైనాలజిస్ట్ డాక్టర్ గోపాల దత్తా కొల్లి తెలిపారు. వరల్డ్ థైరాయిడ్ డే సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశ్చర్యకరంగా, 60 శాతం మందికి తమ సమస్య గురించి తెలియదు. స్త్రీలు పురుషుల కంటే 5–8 రెట్లు ఎక్కువగా ఈ సమస్యలను ఎదుర్కొంటారన్నారు. ప్రతి 8 మంది స్త్రీలలో ఒకరు తమ జీవితంలో థైరాయిడ్ సమస్యను అనుభవిస్తారన్నారు. 60 ఏళ్లు పైబడిన వారు, గర్భిణులు ఎక్కువ ప్రమాదంలో ఉంటారన్నారు.స్త్రీలు, 60 ఏళ్లు పైబడిన వారు, గర్భిణులు స్త్రీలు, కుటుంబంలో థైరాయిడ్ సమస్యలున్నవారు, ఆటోఇమ్యూన్ వ్యాధులు (డయాబెటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్) ఉన్నవారు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఎండోక్రైనాలజిస్ట్ సూచనలను పాటించండి, సరైన మోతాదులో, సమయానికి మందులు తీసుకోవాలి. ధూమపానం, అధిక అయోడిన్ సప్లిమెంట్లు, ప్రాసెస్డ్ లేదా ఫాస్ట్ ఫుడ్‌లు, సోయా ఉత్పత్తులను పరిమితంగా తినాలి. 35 ఏళ్లు పైబడిన స్త్రీలు లేదా కుటుంబ చరిత్ర ఉన్నవారు తరచూ థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. అధిక బరువు థైరాయిడ్ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుందన్నారు.

షష్టి పూర్తి ట్రైలర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ నటించిన షష్టి పూర్తి చిత్రం ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ నెల 30న విడుదల కానున్న షష్టి పూర్తి చిత్రం ట్రైలర్ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగింది. షష్టిపూర్తి చిత్రం ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్ విచ్చేసి చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాజేంద్ర ప్రసాద్‌ను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దర్శకుడు పవన్ ప్రభ చెప్పిన కథ నచ్చడంతో ఈ చిత్రంలో నటించేందుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. ఈ చిత్రం కుటుంబ సన్నివేశాలు అందరిని అలరిస్తయని చెప్పారు. కొన్ని భావో గ్య సన్నివేశాలు, హీరో రూపేష్, హిరోయిన్ ఆకాంక్ష మధ్య ప్రేమ సన్నివేశాలు ఆలోచింపచేసే విధంగా ఉంటాయని తెలిపారు. లేడీస్ టైలర్ చిత్రంలో తనతో నటించిన అలనాటి హీరోయిన్ అర్చనతో మరోసారి షష్టి పూర్తి చిత్రంలో నటించడం ఆనందంగా ఉందన్నారు. తల్లీ, తండ్రీ, కొడుకు మధ్య సాగే సన్నివేశాలను దర్శకుడు పవన్ ప్రభ చాలా చక్కగా చిత్రీకరించారని పేర్కొన్నారు. హీరో, నిర్మాత రూపేష్ మాట్లాడుతూ ఈ చిత్రంలో రాజేంద్ర ప్రసాద్ కుమారుడుగా నటించడం సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారన్నారు. అలనాటి హీరోయిన్ అర్చన మాట్లడుతూ రాజేంద్ర ప్రసాద్‌తో నటించిన లేడీస్ టైలర్ ఘన విజయం సాధించిందని మరోసారి ఆ కాంబో రిపీట్ కానుందని టెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. దర్శకుడు పవన్ ప్రభ మాట్లడుతూ తాను మొదటిసారిగా రాజేంద్ర ప్రసాద్‌తో షష్టి పూర్తి చిత్రం నిర్మించినట్లు తెలిపారు. హీరోయిన్ ఆకాంక్ష సింగ్ మాట్లాడుతూ షష్టి పూర్తి చిత్రంలో తన క్యారెక్టర్ తెలుగు ప్రేక్షకులకు ఎంతగానో నచ్చుతుందని చెప్పారు. గేయ రచయిత చైతన్య ప్రసాద్ మాట్లాడుతూ రాజేంద్ర ప్రసాద్‌కు ఆ నలుగురు చిత్రానికి, చిత్రానికి కూడా గేయ రచయితగా పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

వినికిడి యంత్రాలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గం వికలాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో అలింకో వారి సహకారం స్వయం శక్తి విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ సంఘం సౌజన్యం తో జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీ రాం రాజ గోపాల్ (తాతయ్య) 5 వినికిడి యంత్రాలను తన చేతుల మీదుగా అందజేశారు. మల్కాపురం గ్రామానికి చెందిన కంచర్ల జ్ఞానేశ్వరి, భీమవరం గ్రామానికి చెందిన సంగెపు లక్ష్మి నారాయణ, భువనగిరి వెంకటేశ్వర్లు, తాడాలపల్లి వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేటకు చెందిన కంచెర్ల సునీతకు ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విని కిడి యంత్రాలను అందించారు. సెక్రటరీ గొనె విజయలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

సెక్టార్-2 ఎస్ఐ బాధ్యతలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు సెక్టార్ –2 ఎస్ఐగా గార్లపాటి వెంకటేశ్వరరావు శనివారం ఎస్ఐ 1 చేతుల మీదగా బాధ్యతలు స్వీకరించారు. సుదీర్ఘ కాలం పాటు కానిస్టేబుల్ (ఐడి పార్టీ)గా, హెడ్ కాని స్టేబు ల్‌గా తిరు వూరు లో పని చేసిన వెంక టేశ్వర రావు ఇటీవల ఎఎస్ఐ నుంచి ప్రమో షన్‌పై ఇక్కడ నుండి బదిలీ అయ్యారు. ఎస్ఐగా ఉద్యోగోన్నతి పొంది రెండో ఎస్ఐగా తిరువూరు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్య నారాయణకు అయన మొక్కను అందజేసి విధులకు హాజరయ్యారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.